మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
30-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 179
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : ద్వాదశి మ.10.34 వరకు, నక్షత్రం: మూల, సా :09.32 వరకు, వర్జ్యం: ఉ.06.07-07.32 వరకు, దుర్ముహూర్తం: సా.05.04-05.55 వరకు, రాహుకాలం: సా.05.10-06.46 వరకు

బెంగాల్ మాజీ సీఎం ఆరోగ్య విషమం..

కలకత్తా, జూలై 29 : పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య(79) ఆస్పత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. శ్వాస సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన్ని శనివారం మధ్యాహ్నం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన క్రిటికల్ కేర్ యూనిట్లో వెంటిలేటర్‌పై ఉన్నారు. 'ప్రస్తుతం ఆయన కండీషన్ విషమంగా ఉంది. ఆక్సిజన్ స్థాయిలు 70కి పడిపోయాయి. దీంతో ఆయన స్పృహలో లేరు. అనంతరం ఆస్పత్రికి తీసుకువచ్చారు. చికిత్స కొనసాగిస్తున్నాం.' అని వైద్యులు తెలిపారు.



ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ఆరుగురు నక్సల్స్ హతం!

నక్సలైట్లు తమ సహోద్యోగుల మరణాలకు గుర్తుగా జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు 'అమరవీరుల వారోత్సవాలు

2

టపాసుల గోదాంలో పేలుడు

ఎనిమిది మంది మృతి

12 మందికిపైగా గాయాలు

టపాసుల గోదాంలో పేలుడు..

ప్రమాదంపై ప్రధాని దిగ్భ్రాంతి

మృతులు కుటుంబాలకు రూ.3లక్షల, గాయపడ్డవారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడ్డవారికి రూ.50 వేల పరిహారం

2

మణిపూర్‌లో భారీ ర్యాలీ

చిన్-కుకీ నార్కో టెర్రరిజంపై ఉక్కుపాదం

అక్రమ వలసల వల్లే ఈ సంక్షోభం

నార్కో టెర్రరిజంపై చర్యలకు డిమాండ్

2

మణిపూర్‌లో 'ఇండియా' బృందం

శాంతిని నెలకొల్పడానికే

ప్రతిపక్షాల కూటమి ఎంపీలు పర్యటన

నేడు గవర్నర్ అనుసూయ ఉకియ్‌తో భేటీ

చురాచాంద్‌పూదుపూర్ పునరావాస కేంద్రాల సందర్శన

2

మంచిమాట

జీవితంలో కొన్నిసార్లు ఒంటరిగా నడవడం కష్టంగా ఉండొచ్చు కానీ.. నిజానికి ఆ ఒంటరితనం నీకు జీవితం అంటే ఏమిటో నేర్పిస్తుంది.

శుభోదయం

వరదలు, సహాయక చర్యలపై సీఎం కేసీఆర్ సమీక్ష

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి

హైదరాబాద్, జూలై 29 (మనం న్యూస్): రాష్ట్రంలో వరదలు, సహాయక చర్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్ వరుసగా మూడోరోజు సమీక్ష నిర్వహించారు. ఇటీవల నాలుగైదు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా వరదలు పోటెత్తిన విషయం తెలిసిందే. కుండపోత వర్షాలకు గోదావరి ఉప్పొంగగా.. వరదలు ముంచెత్తాయి. వరదలపై ఎప్పటికప్పుడు నేతలు, అధికారులతో ఆరా తీస్తూ ఎప్పటికప్పుడు సూచనలు చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో వరుసగా శనివారం వరుసగా మూడో రోజు మూడో రోజు మంత్రులు, అధికారులు విస్తృతంగా సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. క్షేత్రస్థాయిలో సహాయక చర్యల గురించి మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఆరా ..మిగతా 2లో

భారీగా మెడికల్ క్యాంపులు

ఎట్టి పరిస్థితులలో ప్రాణ నష్టం జరగకుండా చూడండి: కేటీఆర్

పట్టణ ప్రాంతాల్లో చెరువులు నిండితే తక్షణం నీటిపారుదల శాఖను సంప్రదించి నిబంధనల మేరకు కొంతమేరకు నీటిని తొలగించి, గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వరద భారీగా వచ్చిన నేపథ్యంలో ప్రజలకు శుద్ధమైన తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలి. కాచి, వడపోసిన తర్వాతే తాగునీటిని వినియోగించుకునేలా ప్రజలను చైతన్యం చేయాలి..

సహాయక చర్యలపై ప్రభుత్వం సన్నద్ధత

వర్షాలు తగ్గుముఖంతో పునరావాస చర్యలు

లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షితంగా తరలించాలి

నిండిన చెరువులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

ప్రతి జిల్లాలో కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు

పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వైద్యానికి ప్రాధాన్యం

అధికారులతో మంత్రి కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ ఆదేశాలు

హైదరాబాద్, జూలై 29 (మనం న్యూస్):

రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సహాయక చర్యలపై ప్రభుత్వం దృష్టి సారించింది. అత్యవసర పనులపై తక్షణ చర్యలకు ఆదేశించింది. ఈ మేరకు కలెక్టర్లు, పురపాలక శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

లక్ష్యం నెరవేరాలంటే ఏకైక ఆయుధం విద్యే

దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి కేవలం విద్యకే ఉంది

భారతీయభాషలు ఎంతో పరిపుష్టమైనవి

సౌభాగ్యవంతమైన భాషలు అనేకం

విద్యావిధానానికి మూడేండ్లు పూర్తి

అఖిలభారత విద్యా సదస్సును ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జూలై 29 : మన దేశంలో పరిపుష్టమైన, సౌభాగ్యవంతమైన భాషలు అనేకం ఉన్నాయని, అయితే అవి ప్రగతి నిరోధక భాషలనే ముద్ర వేశారని, ఇంత కన్నా దురదృష్టం వేరొకటి ఉంటుందా? అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశ్నించారు. స్థానిక భాషలను ప్రోత్సహించిన దేశాలే అభివృద్ధిలో పురోగమించాయన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. జాతీయ విద్యావిధానానికి మూడేండ్లు పూర్తైన సందర్భంగా అఖిలభారత విద్యా సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. ప్రధాన మంత్రి శ్రీ పథకం కింద పాఠశాలలకు మొదటి విడత నిధులను విడుదల చేశారు. దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి కేవలం విద్యకే ఉందన్నారు మోదీ. ఏ లక్ష్యంతోనైతే దేశం ముందుకు సాగుతుందో.. ఆ లక్ష్యం నెరవేరాలంటే ఏకైక ఆయుధం విద్యేనన్నారు. పరిశోధనా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి, దేశంలోని విద్యావేత్తలు చాలా కష్టపడ్డారన్నారు. 10 ప్లస్ 2 విద్యావిధానం బదులుగా.. 5 +3+3+4 తీసుకొచ్చామన్నారు మోదీ. మన విద్యా వ్యవస్థ భారత సాంప్రదాయాలను పరిరక్షించేలా ఉందని చెప్పారు. ఆధునిక సైన్స్, టెక్నాలజీలో కూడా ముందుకు సాగుతామన్నారు ..మిగతా 2లో

తీరని కన్నీటి వ్యథ..

భద్రకాళి చెరువుకు గండి

వివరాలు.. 2లో

ప్రజలతో మూడు ముక్కలాట ఆడుతున్నారు

బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలది ముక్కోణపు ప్రేమకథ : కిషన్‌రెడ్డి

బీజేపీ.. బీఆర్ఎస్‌తో ఎప్పటికీ కలవదని స్పష్టీకరణ

బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, జైపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి

త్వరలోనే కేసీఆర్ కుటుంబం నుంచి తెలంగాణకు విముక్తి: తరుణ్ ఛుగ్

ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

బాధిత కుటుంబాలకు తక్షణమే రూ. 25వేల ఆర్థిక సహాయమందించాలి : ఎమ్మెల్యే ఈటల రాజేందర్

వరద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఈటల

10

భద్రాచలానికి రూ.వెయ్యి కోట్ల హామీ ఏమైంది..?

ఏడాది గడిచినా పైసా ఇచ్చింది లేదు

మళ్లీ అధికారంకోసం పాకులాట

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

మున్నేరు ముంపు బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

వివరాలు.. 10లో

కేసీఆర్ హామీ ఏమైంది..?

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే భద్రాచలం ప్రజలకు ఇబ్బందులు

సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క

10

ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదు

11

ముంపు ప్రాంతాల్లో రేవంత్ రెడ్డితో పర్యటించిన ఎల్బీనగర్ ఇంచార్జ్, మల్‌రెడ్డి రామ్ రెడ్డి

మణిపూర్‌లో భారీ ర్యాలీ

ఇంఫాల్, జూలై 29 (మనం న్యూస్): జాతుల మధ్య ఘర్షణలతో మణిపుర్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 'మణిపుర్ సమగ్రతపై సమన్వయ కమిటీ' ఆధ్వర్యంలో.. శనివారం ఇంఫాల్‌లో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. వేలాదిమంది పౌరులు ఈ ర్యాలీలో పాల్గొని.. మణిపుర్ సమగ్రతను కాపాడాలని నినాదాలు చేశారు. రాష్ట్రంలో ఘర్షణలకు కారణమవుతోన్న సంఘవిద్రోహ శక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ వలసల వల్లే ఈ సంక్షోభం మొదలైందని ఆరోపిస్తూ.. చిన్-కుకీ నార్కో టెర్రరిజంపై ఉక్కుపాదం మోపాలని కోరారు. మణిపుర్ విభజనకు వ్యతిరేకంగా 2001లో నిర్వహించిన ర్యాలీ అనంతరం స్థానికంగా చేపట్టిన అతిపెద్ద ర్యాలీ ఇదే. ఇంఫాల్‌లోని తంగ్ మీబాండ్ నుంచి ప్రారంభమై హప్తా కాంగ్‌జేబుంగ్ వరకు దాదాపు 8 కి.మీల మేర సాగింది. స్థానికంగా ఘర్షణలకు ముగింపు పలకాలని, మయన్మార్ నుంచి అక్రమంగా వచ్చి రాష్ట్రంలో సమస్యలు సృష్టిస్తున్న అనుమానిత నార్కో-టెర్రరిస్టులను నిర్మూలించాలని తీర్మానించారు. వీలైనంత త్వరగా మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని కోరుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వినతి పత్రం ఇస్తామని ర్యాలీ నిర్వాహకులు తెలిపారు. ఇదిలా ఉండగా.. దాదాపు మూడునెలలుగా మణిపుర్‌లో తీవ్ర కల్లోల పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఇటీవల వెలుగులోకి వచ్చిన వీడియో ఘటన తీవ్ర దుమారం రేపింది. ఈ కేసును కేంద్రం.. సీబీఐకి అప్పగించింది. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన సీబీఐ.. ఈ కేసులో దర్యాప్తును ప్రారంభించింది. వీడియో ఘటన కేసులో ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. మరోవైపు.. ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపీలు మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. శాంతియుత పరిష్కారం కనుగొనేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరీ అన్నారు.

టపాసుల గోదాంలో పేలుడు

చెన్నై, జూలై 29 : తమిళనాడులో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. కృష్ణగిరి వద్ద బాణాసంచా గోడౌన్లో భారీ పేలుడు సంభవించింది. అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు ధాటికి మృతదేహాలు చిద్రమై పడి ఉన్నాయి. అప్రమత్తమైన అగ్నిమాపక శాఖ మంటలను అదుపులోకి తీసుకువచ్చే చర్యలు చేపట్టారు. ఘటనాస్థంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఫ్యాక్టరీకి ఆనుకుని ఉన్న కొన్ని హోటళ్లు కూడా కూలిపోయాయి. పలు భవంతులు స్వల్పంగా దెబ్బతిన్నాయి. కాగా.. శిథిలాల కింద ఎంత మంది చిక్కుకున్నారో స్పష్టంగా తెలియదు. వారిని బయటికి తీయడానికి సహాయక చర్యలు జరుగుతున్నాయి. ప్రస్తుతం 12 మంది తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని కోరారు. మృతులు కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారాన్ని ప్రకటించారు. గాయపడ్డవారికి రూ.50వేలు ఇస్తామని ట్విట్టర్ వేదికగా తెలిపారు. పజాయపెట్టెలో జరిగిన ప్రమాదం భాదకలిగించిందని సీఎం స్టాలిన్ అన్నారు. బోగనపల్లిలోని ఓ ప్రైవేటు ఫ్యాక్టరీ బాణాసంచాను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన సీఎం.. రూ.3లక్షల పరిహారాన్ని ప్రకటించారు. తీవ్రంగా గాయపడ్డవారికి రూ.లక్ష ఇవ్వనున్నట్లు చెప్పారు. స్వల్పంగా గాయపడ్డవారికి రూ.50 వేలు పరిహారాన్ని కేటాయించారు.

మణిపూర్‌లో 'ఇండియా' బృందం

ఇంఫాల్, జూలై 29: కల్లోలిత మణిపుర్‌లో ప్రతిపక్షాల కూటమి 'ఇండియా'కు చెందిన ఎంపీలు పర్యటిస్తున్నారు. అక్కడి క్షేత్రస్థాయి స్థితిగతులను పరిశీలించనున్నారు. అలాగే కొద్దికాలంగా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతోన్న మైతేయ్, కుకీ వర్గాలకు చెందిన ప్రజలతో మాట్లాడనున్నారు. శాంతియుత పరిష్కారం కనుగొనేందుకే తాము ఇక్కడకు వచ్చినట్లు కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధరీ అన్నారు. 21మంది సభ్యులతో కూడిన ఆ బృందం దిల్లీ నుంచి విమానంలో ఇంఫాల్‌కు చేరుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా వారంతా హెలికాప్టర్లో చురాచాంద్‌పుర్కు వెళ్తారు. ఒకటే హెలికాప్టర్ అందుబాటులో ఉండటంతో రెండు బృందాలుగా ఏర్పడి అక్కడకు చేరుకోనున్నారు. అక్కడి పునరావాస కేంద్రాల్లోని కుకీ వర్గ ప్రజలతో మాట్లాడనున్నారు. అలాగే బిష్ణుపుర్ జిల్లాలోని మైతేయ్లున్న పునరావాస కేంద్రానికి రోడ్డు మార్గంలో వెళ్లనున్నారు. ఆదివారం వారు మణిపుర్ గవర్నర్ అనుసూయ ఉకియ్‌తో భేటీ కానున్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సాధ్యమైనంత త్వరగా శాంతి పునరుద్ధరించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆమెతో చర్చించనున్నారు. ఇంతకుముందు గవర్నర్ కూడా చురాచాంద్‌పూర్‌పుర్ పునరావాస కేంద్రాలను సందర్శించారు. ఆ సందర్భంగా కొందరు మహిళలు గవర్నర్ ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆ క్రమంలో వారు కన్నీటిపర్యంతమయ్యారు. వారి బాధ విని గవర్నర్ చలించిపోయారు. వారిని దగ్గరికి తీసుకొని ఓదార్చారు. ఈ ఘర్షణల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించిన కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు.

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్, జూలై 29: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం భద్రతా సిబ్బంది, నక్సలైట్ల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ స్థలంలో మతదేహాలు ఏవీ కనుగొనబడనప్పటికీ దాదాపు నాలుగు నుంచి ఆరుగురు నక్సలైట్లు మరణించారని సమాచారం. నక్సలైట్లు గాయపడిన లేదా మరణించిన వారిని వెంటనే అడవుల్లోకి లాగగలిగారని అధికారులు వెల్లడించారు. ఈ ఉదయం చింతగుఫా, కిస్టారం పోలీస్ స్టేషన్ సరిహద్దుల్లోని మావోయిస్టుల కోటలో ఉన్న ఛోటేకెడ్వాల్ గ్రామ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉన్నప్పుడు ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసు అధికారి తెలిపారు. రాష్ట్ర పోలీసు జిల్లా రిజర్వ్ గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ యొక్క ఎలైట్ కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్‌కు చెందిన సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని చెప్పారు. డివిజన్ కమిటీ సభ్యుడు, మావోయిస్టుల కిస్టారం ఏరియా కమిటీ ఇన్‌ఛార్జ్ రాజు, కీలక మావోయిస్టులు ఛోటేకెడ్వాల్, బడేకెడ్వాల్, సింఘన్‌మడ్గు గ్రామాలలో 30-35 మంది కార్యకర్తలతో కలిసి ఉన్నారనే సమాచారం ఆధారంగా ఆపరేషన్ ప్రారంభించబడిందని ఆ పోలీసు అధికారి వెల్లడించారు. నక్సలైట్లు భద్రతా సిబ్బందిపై కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు జరిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఓ గంట పాటు జరిగిన కాల్పుల్లో దాదాపు ఆరుగురు మావోయిస్టులు మతి చెందినట్లు అనుమానిస్తున్నారు. ఆ ప్రాంతంలో ఆపరేషన్ ఇంకా జరుగుతోందని అధికారి తెలిపారు. నక్సలైట్లు తమ సహోద్యోగుల మరణాలకు గుర్తుగా జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు 'అమరవీరుల వారోత్సవాలు' పాటిస్తారు. అమరవీరుల వారోత్సవం నేపథ్యంలో అనేక నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలు, ముఖ్యంగా బస్తర్ డివిజన్‌లోని ఏడు జిల్లాలు, అంటే దంతెవాడ, బీజాపూర్, బస్తర్, నారాయణపూర్, కొండగావ్, సుక్మా, కంకేర్‌లలో పోలీసులు భద్రతను పెంచుతారు. ఎందుకంటే ప్రజా ఆస్తులను దెబ్బతీసేందుకు నక్సల్స్ అనేక విధ్వంసక చర్యలను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

తీరని కన్నీటి వ్యథ..

వరద కష్టాల నుంచి తేరుకోని బాధితులు
ఆప్తులను కోల్పోయిన ఆవేదనలో కొందరు..
సర్వమూ పోగొట్టుకున్న బాధలో మరికొందరు
వరంగల్‌లో భద్రకాళి చెరువుకు గండి
దిగువ కాలనీలవాసులను
ఖాళీ చేయించిన అధికారులు
నగరంలో ఇంకా పలు ప్రాంతాలు నీటిలోనే..
మోరంచపల్లిలో శనివారం
రెండు మృతదేహాలు లభ్యం
ఇంకా విషాదంలోనే ఉన్న కొండాయి
ప్రభుత్వం ఆదుకోవాలంటూ వేడుకోలు

జయశంకర్ భూపాలపల్లి, జూలై 29 (మనం న్యూస్): రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు మిగిల్చిన వ్యథ ఇప్పట్లో తీరే పరిస్థితి కనిపించడం లేదు. వరదల్లో తమవారిని కోల్పోయిన ఆవేదనలో కొందరు.. ఇళ్లు, సామగ్రి, పశువులు, పంటలు నష్టపోయిన ఆందోళనలో మరికొందరు.. ఎక్కడ చూసినా విషాదమే కనిపిస్తోంది. రోడ్లు, వంతెనలు దెబ్బతిని రాకపోకలు లేక, సరిగా సాయం అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక గ్రామాలు చీకట్లోనే మగ్గుతున్నాయి. ముఖ్యంగా నీట మునిగిన వరంగల్ నగరంతోపాటు పూర్తిగా దెబ్బతిన్న మోరంచపల్లి, కొండాయి గ్రామాల్లో పరిస్థితి ఇంకా దారుణంగానే ఉంది. దీనికితోడు వరంగల్ నగరంలో శనివారం భద్రకాళి చెరువుకు గండిపడటం మరోసారి భయాందోళన రేపింది. అధికారులు సకాలంలో స్పందించి, దిగువన కాలనీలను ఖాళీ చేయించడంతో ప్రమాదం తప్పింది.

భద్రకాళి చెరువుకు గండి

ఇప్పటికే నీట మునిగి అతలాకుతలమైన వరంగల్లోని భద్రకాళి చెరువుకు శనివారం గండిపడింది. చెరువుకు ఒక్కసారిగా వరద పెరగడంతో పోతననగర్ వైపు కట్టకు కోతపడింది. దీంతో పోతననగర్, సరస్వతినగర్ కాలనీల జనం భయాందోళనకు గురయ్యా రు. విషయం తెలిసిన అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. పోలీసులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి.. ఈ రెండు కాలనీలతోపాటు కాపువాడ కాలనీ, రంగపేటల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గండిపడిన ప్రాంతంలో వెంటనే మరమ్మతులు చేపట్టారు. చెరువు గండిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్విప్ వినయభాస్కర్‌లు పరిశీలించారు. కాలనీల ప్రజలను ముందు జాగ్రత్తగా మాత్రమే తరలించామని.. చెరువు గండి కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. కాగా.. భద్రకాళి చెరువు శిఖం భూముల్లో ఆక్రమణలే ప్రస్తుత దుస్థితికి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. పాత రికార్డుల ప్రకారం భద్రకాళి చెరువు విస్తీర్ణం 621 ఎకరాలు అయితే.. సుమారు41 ఎకరాలు ఆక్రమణకు గురైనట్టు చెప్తున్నారు. ఇంకా నీటిలోనే పలు కాలనీలు..: భారీ స్థాయిలో వరదలతో జలమయమైన వరంగల్ నగరంలో ఇంకా పలు కాలనీలు నీటిలోనే ఉన్నాయి. 33వ డివిజన్ సీఆర్‌నగర్, 34వ శివనగర్, 39వ డివిజన్ శాకరాసికుంట కాలనీ రోడ్లపై వరద నీరు పారుతూనే ఉంది. అక్కడి ప్రజలు పునరావాస కేంద్రాల్లోనే తలదాచుకుంటున్నారు. ఖిలా వరంగల్ అగర్త చెరువుల మత్తడి నీరు మైసయ్యనగర్ మీదుగా శివనగర్లోని రహదారులపై పారుతోంది. ఇక మిగతా ప్రాంతాల్లోని కాలనీల్లో వరద తగ్గిపోవడంతో జనం ఇళ్లకు చేరుకుంటున్నారు. కానీ ఇళ్ల నిండా బురద ఉండటం, సామగ్రి అంతా తడిసిపోవడాన్ని చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరంగల్లో వరద నష్టం

రూ. 414కోట్లు: వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో భారీ వర్షాలు, వరదలతో ఊహించని విధంగా ప్రాణ, ఆస్తినష్టం జరిగిందని.. బాధితులను అన్నివిధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్లో ఉమ్మడి జిల్లా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో రూ.414 కోట్లు నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా వేశామని మంత్రి తెలిపారు. వరంగల్, హన్మకొండ జిల్లా ల్లో 36 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని.. 38 రెస్క్యూ టీమ్ల ద్వారా 2,055 మందిని వివరించారు. 207 ఇళ్లు పూర్తిగా, 480 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని అధికారులు గుర్తించినట్టు తెలిపారు. బాధితులు ఆందోళన చెందవద్దని, త్వరలో పరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చారు.

లక్ష్యం నెరవేరాలంటే ఏకైక ఆయుధం విద్యే

(మొదటిపేజీ తరువాయి)

మోదీ. యువత ప్రతిభను భాషల ఆధారంగా అణచివేయడం అతిపెద్ద అన్యాయమని చెప్పారు. జాతీయ విద్యా విధానం, 2020 మూడో వార్షికోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ప్రగతి మైదానంలో శనివారం ఆయన ఆలిండియా ఎడ్యుకేషన్ కన్వెన్షన్‌ను ప్రారంభించారు. ఆంగ్లంలో మాట్లాడటం రానివారి ప్రతిభను ఎన్నడూ ఆమోదించేవారు కాదన్నారు. గ్రామీణ ప్రాంతాలవారు ఈ సమస్యను తీవ్రంగా ఎదుర్కొన్నారని తెలిపారు. తాను ఐక్య రాజ్య సమితిలో కూడా భారతీయ భాష హిందీలోనే మాట్లాడతానని చెప్పారు. జాతీయ విద్యా విధానంలో ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల దేశానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. భాషలతో విద్వేష వ్యాపారాలు చేసేవారి పట్టర్లు మూతపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమం ప్రగతి మైదానంలోని భారత్ మండపంలో జరిగింది. అఖిల భారతీయ శిక్షా సమాగమం పేరుతో శని, ఆదివారాల్లో ఈ కన్వెన్షన్ జరుగుతుంది. విద్యావేత్తలు, స్జబెక్ట్ నిపుణులు, విధాన నిర్ణేతలు, పారిశ్రామిక రంగ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

సెమీకండక్టర్ పరిశ్రమలకు ఆర్థిక సాయం

సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలకు కేంద్రం 50 శాతం ఆర్థిక సాయం చేయనుంది. దేశంలో సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమలకు ఊతం ఇచ్చే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. స్థానికంగా సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమలు నెలకొల్పే టెక్నాలజీ సంస్థలకు 50 శాతం ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. ఇలాంటి పరిశ్రమలకు తమ ప్రభుత్వం రెడ్‌కార్పెట్ పరుస్తోందని అన్నారు. శుక్రవారం గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో 'సెమికాన్ ఇండియా-2023' సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. ప్రపంచంలో వేర్వేరు కాలాల్లో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే ప్రతి పారిశ్రామిక విప్లవాన్ని ముందుకు నడిపించాయని గుర్తుచేశారు. ఇప్పుడు నాలుగో పారిశ్రామిక విప్లవాన్ని భారతీయుల ఆకాంక్షలే ముందుకు నడిపిస్తున్నాయని తాను నమ్ముతున్నానని ప్రధాని తెలిపారు. భారత్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తి అనుకూల వాతావరణం ఉందన్నారు. 'సెమికాన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా పరిశ్రమ వర్గాలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వివరించారు.

బండి సంజయ్‌కు కీలక పదవి

జాతీయకార్యదర్శిగా నియామకం
డికె,అరుణ, సత్యకుమార్ పదవులు యధాతథం
జాతీయకార్యవర్గం పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, హైదరాబాద్, జూలై 29 (మనం న్యూస్): బీజేపీ తెలంగాణ ఎంపీ బండి సంజయ్‌కు ప్రమోషన్ లభించింది. ఆయనకు అధిష్ఠానం కీలక పదవి అప్పగించింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్‌ను నియమిస్తూ జాతీయ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే డీకే అరుణను జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు నడ్డా ఉత్తర్వులు జారీచేశారు. ఇక ఏపీ బీజేపీ నేత సత్యకుమార్‌కు సైతం మరోసారి జాతీయ కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ బీజేపీ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి బండి సంజయ్ ను తప్పించిన అధినాయకత్వం ఆయనకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా పార్టీలో అసంతృప్తిని చల్లార్చే ప్రయత్నం చేసింది.. జాతీయ స్థాయిలో ఉన్నతమైన పదవిని కట్టబెట్టింది. బండి సంజయ్‌ను జాతీయ కార్యదర్శిగా నియమించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ రాజీనామా చేసినప్పటి నుంచి ఆయన పదవికి సంబంధించి రకరకాల ఊహాగానాలు వచ్చాయి. బండి సంజయ్ సేవలను వినియోగించుకోవడానికి కేంద్ర నాయకత్వం ఆయనకు కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించడమో లేక జాతీయ కార్యదర్శిగా నియమించి కొన్ని రాష్ట్రాలకు బాధ్యులుగా పంపించే అవకాశం ఉందని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఒకే వ్యక్తికి ఒకే పదవి అన్న కారణంతో కేంద్ర మంత్రి పదవికి కిషన్‌రెడ్డి రాజీనామా చేయాల్సి ఉంది. ఆయన రాజీనామాతో కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణకు ప్రాతినిధ్యం లేకుండా పోతుంది. దీంతో ఆయన స్థానంలో రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన బండి సంజయ్‌కు అవకాశం కల్పిస్తారని ప్రచారం జరిగింది. కానీ తాజాగా బండి సంజయ్‌ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ జాతీయ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే జాతీయ కార్యవర్గాన్ని బీజేపీ అధినాయకత్వం పునరుద్దరించింది. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి పలువురికి అందులో స్థానం కల్పించారు. తెలంగాణ నుంచే మరో నేత డీకే అరుణకి కూడా జాతీయకార్యవర్గంలో మరోసారి చోటు లభించింది. ఆమెను జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగించారు. ఏపీ నుంచి సత్యకుమార్‌ను ప్రధాన కార్యదర్శిగా కొనసాగిస్తున్నారు. ఆయన్ని ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేస్తారని అప్పట్లో ప్రచారం జరిగింది. కానీ అనూహ్యంగా పురందేశ్వరిని అధ్యక్షురాలిగా చేసింది అధినాయకత్వం. అందుకే సత్య కుమార్‌ను జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిస్తున్నారు.

భారీగా మెడికల్ క్యాంపులు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ...పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇతర శాఖలతో మున్సిపల్ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. నిండిన చెరువులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలకు ప్రతి జిల్లాలో కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారులపై పేరుకుపోయిన బురదను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ప్రతి పట్టణంలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య డ్రైవ్‌ని చేపట్టాలన్నారు. ప్రజలు మంచినీరు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పెద్ద ఎత్తున మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాలు తొలగగించడం ద్వారా ప్రమాదాలు రాకుండా చూడాలన్నారు. విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకొని మరమ్మతులు చేయాలని అధికారులను కేటీఆర్ ఆదేశించారు. రాష్ట్రంలో గత వారం రోజులుగా భారీగా కురిసిన వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో తీసుకోవాల్సిన కార్యక్రమాలపై పురపాలక శాఖ అధికారులకు మంత్రి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, సురక్షిత తాగునీటి సరఫరా, వాటర్ బార్న్ డిసీజెస్ రాకుండా చేపట్టాల్సిన వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సహాయ కార్యక్రమాలను ఒక సవాలుగా తీసుకొని మరింత నిబద్ధతతో ముందుకు పోదామని అధికారులకు పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అధికారులదిరికీ ఇప్పటికే సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితులలో ప్రాణ నష్టం జరగకుండా చూడడమే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా గుర్తించాలన్నారు. పట్టణాల్లో ఉన్న చెరువులు పూర్తిగా నిండాయని.. వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరమైతే సాగునీటి శాఖతో మాట్లాడి ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాల మేరకు వాటిని కొంత ఖాళీ చేయించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అవసరమైతే తరలించాలని మంత్రి ఆదేశించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సహాయక చర్యలపైన ఎక్కువ దృష్టి సారించాలన్నారు. సహాయ కార్యక్రమాల సమన్వయం కోసం హైదరాబాద్‌తో పాటు ప్రతి జిల్లాలోని కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణాల్లో ఉన్న రహదారులను వెంటనే మోటర బుల్‌గా తయారు చేయాలని.. దీని కోసం అవసరం అయిన తాత్కాలిక మరమత్తులు చేపట్టాలని తెలిపారు. ప్రతి పట్టణంలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య డ్రైవ్‌ని చేపట్టాలన్నారు. పేరుకుపోయిన నీటిని తొలగించేందుకు డీ వాటరింగ్ పంపులను కూడా వినియోగించాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సురక్షిత తాగునీరును అందించాలని ఆదేశించారు. సురక్షిత తాగునీరు సరఫరా కోసం మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకొని పైపులైన్ల లీకేజీలు వెంటనే మరమ్మతులు చేయడము, తాగునీటి క్లోరినేషన్ వంటి కార్యక్రమాలను వేగంగా చేపట్టాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డీఎంహెచ్‌వోలతో సమన్వయం చేసుకొని అవసరమైన వైద్య ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మిగిలిపోయిన శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖతో జాగ్రత్తగా సమన్వయం చేసుకొని మరమత్తు కార్యక్రమాలను చేపట్టాలని మంత్రి కేటీఆర్ ఆదేశించారు.

ప్రజలతో మూడు ముక్కలాట ఆడుతున్నారు

జిట్టా ఆరోపణలకు స్పందించను

న్యూఢిల్లీ, హైదరాబాద్, జూలై 29 (మనం న్యూస్): బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలది ముక్కోణపు ప్రేమకథ అని... ఈ మూడు పార్టీలూ కలిసి తెలంగాణ ప్రజల జీవితాలతో మూడు ముక్కలాట ఆడుతున్నాయని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. తెలంగాణలో ఆ మూడు పార్టీలు నాటకాలు ఆడుతూ అనేక రకాలుగా తప్పుడు ప్రచారం చేస్తు న్నాయని విమర్శించారు. తెలంగాణలో ఎన్ని కలకు ముందు లేదా తర్వాత కలిసి ప్రయాణం చేసే ఈ మూడు పార్టీల మధ్య ముక్కోణపు ప్రేమ కథ నడుస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు ఆయా పార్టీల అసలు స్వరూ పం తెలిసిపోయిందని, అందుకే బీజేపీకి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోందన్నారు. శనివారం ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ (మల్కాజ్‌గిరి), నేతలు జైపాల్ రెడ్డి (జహీరాబాద్), లక్ష్మారెడ్డి (రంగారెడ్డి) కాషాయ కండువా కప్పుకున్నారు. కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్చార్జి తరుణ్ ఛుగ్, ఎన్నికల ఇన్చార్జి ప్రకాశ్ జవదేకర్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ లక్ష్మణ్ సమక్షంలో ఈ నలుగురు నాయకులకు పార్టీ సభ్యత్వ రశీదు అందించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా పనిచేసిన వారు బీజేపీలో చేరారని... మరిన్ని చేరికలు ఉండేలా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు వెళతామన్నారు.

సమీకరణలు

ఏ రోజు కూడా బీజేపీ, బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయలేదని.. భవిష్యత్తులోనూ పనిచేయ బోదని కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు. బీఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యంగా బీజేపీ పనిచే స్తుందన్నారు. కాగా జిట్టా బాలకృష్ణారెడ్డి ఇచ్చే సర్టిఫికెట్ తనకు అవసరం లేదని.. అతను చేసే ఆరోపణలపై జవాబు చెప్పాల్సిన అవసరం కూడా లేదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్ మాట్లాడుతూ, 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్లోకి వెళ్ళారని, అందుకే ఇప్పుడు తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ పట్ల నమ్మకం పోయిందన్నారు. త్వరలోనే కేసీఆర్ కుటుంబం నుంచి తెలంగాణకు విముక్తి లభిస్తుందన

పేరుకే వందపడకల ఆసుపత్రి

- నేటికీ అందుబాటులో లేని మెరుగైన వైద్య సేవలు
- ప్రజల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే చూసుకో ఊరుకోం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు

దుబ్బాక టౌన్, జూలై 29, మనం న్యూస్ః దుబ్బాక పట్టణంలో నిర్మించిన ప్రభుత్వాసుపత్రి పేరుకే వంద పడకల ఆసుపత్రి అని, ప్రజలకు మాత్రం మెరుగైన వైద్యం అందడం లేదని, ఏదైనా సమస్య ఉత్పన్నమైతే సిద్దిపేట ఆసుపత్రికి తరలించడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శనివారం రోజున దుబ్బాకలోని చెరుకు శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ నీరు సరిగా లేక గత రెండు మూడు రోజుల నుండి ఎంతో మంది అస్వస్థతకు గురవుతున్నారని, ప్రతి రోజు 20 – 30 మంది ఆసుపత్రిపాలవడం బాధాకరమన్నారు. కలుషిత నీరు తాగి పద్మశాలిగడ్డకు చెందిన సుంగూరి కుంటయ్య మరణించడం బాధాకరమని, కుంటయ్య మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయిందని, రాష్ట్రప్రభుత్వం వెంటనే ఆ కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. దుబ్బాకలో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని నియమించాలని వారు కోరారు. కలుషిత నీరు తాగిన గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని, ఇంత పెద్దసంఘటన జరిగినా జిల్లా వైద్యాధికారులు పర్యటించకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే చూస్తూ ఊరుకోమని, బాధిత కుటుంబాలకు న్యాయం జరగకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిరసన దీక్షను చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి, ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీను, మున్సిపల్ జనరల్ సెక్రటరీ మంద శ్రీనివాస్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదానం

వరంగల్ టౌన్, జూలై 29, మనం న్యూస్ : వరంగల్ దసరా రోడ్ కరీమాబాద్ మున్నూరు కాపు సంఘం తరపున బిఆర్ నగర్, ఎన్ఎన్ నగర్ వరద బాధితులకు కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిరాశ్రయులై, వసతి గహాలలో ఉండి కట్టు బట్టలతో ఇండ్లు వదిలి వచ్చిన బిఆర్ నగర్, ఎన్ఎన్ నగర్ వరద బాధితులకు మున్నూరు కాపు సంఘం తరపున శనివారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో వరద బాధితులు పిల్లలు, మహిళలు, వద్ధులు పాల్గొని అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ పల్లం పద్మ-రవీందర్ సంఘం అధ్యక్షుడు తోట రమేష్, ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్యామ్, వగిలిశెట్టి అనిల్ కుమార్, ఆవుల శ్రీనివాస్, బొల్లం ప్రతాప్ మిగతా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భద్రకాళి చెరువుకు గండితో ప్రమాదం లేదు.. అన్ని జాగ్రతలు చేపట్టాం

- సీపీ రంగనాథ్

వరంగల్, జూలై 29, మనం న్యూస్ : వరంగల్ నగర నడిబొడ్డున గల భద్రకాళి చెరువుకు గండి పడడం వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరమేమి లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ స్పష్టం చేశారు. గండి పడిన ప్రాంతాన్ని జిల్లా అధికార యంత్రాంగంతో పాటు వరంగల్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. సీపీ రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ భద్రకాళీ చెరువుకు గండి పడిందని ప్రజలు కలవరపడాల్సిన అవసరమేమి లేదన్నారు. చెరువు దిగువ ప్రాంతాలకు కూడా ప్రమాదేమేమి ఉండదన్నారు. అయితే ముందు జాగ్రత్త చర్యగా మాత్రమే సమీప కాలనీలను ప్రజలను ఖాళీ చేయిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్టు చెప్పారు. చెరువుకు పడ్డ గండి కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరుగకుండా అన్నీ పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. వరద ఉధతి తగ్గించేందుకు ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న నీటిని దారి మళ్లించే చర్యలతో పాటు నిలిపి వేయించే చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ సీపీ వివరించారు. ఇప్పటికైతే ప్రమాదేమమి లేదని తేల్చి చెప్పారు. అయినప్పటికీ చెరువు పరిసర ప్రాంతాల్లో పోలీసుల పర్యవేక్షణ జరుపుతున్నారని, డ్రోన్‌ల ద్వారా కలెక్టర్ కూడా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వరంగల్ సీపీ రంగనాథ్ తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు స్వీయ నియంత్రణ పాటించాలి

- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు స్వీయ నియంత్రణ పాటించాలి
- ఇంతటి భారీ వర్షాలు 50 ఏండ్లలో ఎప్పుడు కురవలే
- నిండుకుండలా చెరువులు
- మహేందర్ మృతి బాధాకరం
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

హుస్నాబాద్, జూలై 29, (మనం న్యూస్): ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌లు అన్నారు. అక్కనపేట మండలం కన్నారం గ్రామంలో గత నాలుగు రోజులు క్రితం చెరువు మత్తడి వాగులో కొట్టుకుపోయి మృతి చెందిన పొన్నాల మహేందర్ కుటుంబాన్ని వారు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ మహేందర్ మృతి చాలా బాధాకరమని, అతని అన్న, తండ్రి గతంలో మరణించారని అతని తల్లి మాత్రమే ఉన్నారని ఒక్కగానొక్క కొడుకు ఆ తల్లికి ఆసరాగా నిలుస్తాడు అనుకుంటే ఈ విధంగా జరగడం దురదృష్టకరమన్నారు. గత 50 ఏండ్లలో ఇంతటి భారీ వర్షాలు ఎప్పుడూ కురువలేదని రాష్ట్ర వ్యాప్తంగా వాగులు, వంకలు, చెరువులు నిండి మత్తల్లు పారుతున్నందున ప్రజలందరూ గమనించి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. చిన్న అజాగ్రత్త వారి కుటుంబాన్ని గర్భశోకాన్ని మిగులుస్తుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని దాదాపు 700 పైచిలుకు చెరువులు, కుంటలు అన్నీ నిండి నిండుకుండలా ఉన్నాయని వారు తెలిపారు. ఎక్కడ ఎలాంటి నష్టం జరగలేదని దేవుని దయవల్ల వర్షాలు తగ్గు ముఖం పట్టాయని వారు పేర్కొన్నారు. ఆనంతరం కట్కూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బడుగు రామచంద్రయ్య తల్లి ఈశ్వరమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, గ్రామానికి చెందిన నారాయణరెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి వారు తెలుసు కున్నారు. ఎవరూ కూడా అందోళన చెందొద్దు మీకు మేము అండగా ఉంటామంటూ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణారావు, హన్మకొండ జిల్లా జడ్పీచైర్మన్ మారంపల్లి సుధీర్‌కుమార్, సిద్దిపేట జిల్లా జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతి రెడ్డి, తదితరులున్నారు.

ప్రభుత్వం తరపున ఆదుకుంటాం

- వాగులో వ్యక్తి కొట్టుకుపోయిన సంఘటన కలిచివేసింది
- వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

హుస్నాబాద్, జూలై 29, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ వాగులో వ్యక్తి కొట్టుకుపోయిన కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం వాగులో కొట్టుకుపోయి మరణించిన ఏడెల్లి రాజయ్య భౌతికకాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవాబుపేట గ్రామంలో వాగులో గల్లంతయిన విషయం తెలుసుకొని హుటాహుటిన అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యలు చేపట్టారని వారు తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి పరిశీలించారు అయినా ఫలితం లేకపోయిందని ఆ దుర్ఘటనలో రాజయ్య మృతి చెందడం బాధకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకష్ణారావు, సిద్దిపేట జిల్లా జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కనపేట జడ్పీటీసీ భూక్య మంగ, అక్కనపేట ఎంపీపీ మాలోతు లక్ష్మీ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, చిగురుమామిడి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, రైతు సమితి అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, నవాబుపేట సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, ఎంపిటీసీ మంకు స్వప్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, తదితరులున్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ..

హుస్నాబాద్ మండలంలోని రాములపల్లిలో సర్పంచ్ మధురెడ్డి తల్లి గంగం వెంకటనర్సవ్వ, హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో కొమ్మరి శ్రీరామ్ రెడ్డిలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్‌లు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- మిషన్ భగీరథ నీటిని వేడిచేసి తాగాలి
- అస్వస్థతకు గురైన వారికి ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన చికిత్స
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్‌రెడ్డి

దుబ్బాక టౌన్, జూలై 29, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, దానిలో భాగంగానే దుబ్బాకలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్రజాహిత ఫౌండేషన్ చైర్మన్ మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున దుబాబక మండలం బల్వంతాపూర్, నర్లన్‌గడ్డ, పద్మశాలిగడ్డ, మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన ప్రజలు అస్వస్థతకు గురి కాగా వారిని వంద పడకల ఆసుపత్రిలో పరామర్శించి బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ నీటిని వేడి చేసి తాగాలని ఆయన సూచించారు. రానున్న రోజుల్లో కురిసే వర్షాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చుట్టూ ఉన్న పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ దుబ్బాక అభివృద్ధికి కృషి చేస్తున్నారని, దానిలో భాగంగానే దుబ్బాక పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మించారని, సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు దుబ్బాక నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అస్వస్థతకు గురైన ప్రజలకు వైద్య సిబ్బంది మెరుగైన చికిత్సను అందిస్తున్నారని, వారి ఆరోగ్యం కూడా నిలకడగా ఉందన్నారు. ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. బాధిత కుటుంబాలు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించి వారు త్వరగా కోలుకునేలా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌చారి, నర్సింహారెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పలు కాలనీలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్న రేవంత్ రెడ్డి

ఎల్బీనగర్, జూలై 29, (మనం న్యూస్): గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంగా వారి ఇబ్బందులను ఎల్బీనగర్ నియోజకవర్గంలో పలు కాలనీలను సందర్శించి ప్రజల ఇబ్బందులను టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న నాలా పనులను పరిశీలించారు. తవ్వి వదిలేసిన నాలా ప్రమాదకరంగా ఉందని అన్నారు. కాలనీ వాసులు ప్రమాదం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

- మిరుదొడ్డి ఎస్ఐ నరేష్

మిరుదొడ్డి, జూలై 29, మనం న్యూస్: శాంతి భద్రత లకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ అన్నా రు. శనివారం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాగులు, చెరువులు, కుంటలు నిండినందున ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. చేపల వేట కోసం చెరువులు, వాగులు కుంటల వద్దకు ఎవరు కూడా వెళ్ల వద్దన్నారు. డ్రైవింగ్ సమ యంలో వాహనానికి సంబం ధించిన ధృవపత్రాలు కలిగి ఉండడంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు ధరించాలన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు.

ఎస్ఐని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

మిరుదొడ్డి, జూలై 29, మనం న్యూస్: మిరుదొడ్డి మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ నరేష్‌ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు. పోలీసుల సూచనలు పాటిస్తూ సమాజంలో సంఘ విద్రోహ శక్తులను పారద్రోల డానికి, సమాజాన్ని సంఘ వ్యతిరేక కార్యకలాపాల నుండి రక్షించడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మద్దెల రాజేశం, ఉపాధ్యక్షులు హర్షద్, కాంగ్రెస్ నాయకులు కనకరారెడ్డి, వెంకట్ గౌడ్, మహేందర్ పాల్గొన్నారు.

ఆగస్టు 1న ఛలో హైదరాబాద్

- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వివేక్

మిరుదొడ్డి, జూలై 29, మనం న్యూస్: ఆగస్టు 01న నిర్వహించే తెలంగాణ విద్యార్థి కధనభేరి ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ వివేక్ కోరారు. శనివారం మిరుదొడ్డి మండల ఏబివిపి కార్యకర్తలతో కలిసి వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పదేళ్ల కేసీఆర్ పాలనలో మోసపోయి తెలంగాణ ప్రజలు గోస పడడం జరుగుతుంద న్నారు. అరకొర వసతులతో అద్వాన్న స్థితిలో ప్రభుత్వ పాఠశాలలు ఆగమైపోవడం జరిగిందన్నారు. కార్పోరేట్ శక్తులు బ్రాండ్ పేరుతో మాఫియాగా మారి అధిక ఫీజుల దోపిడీ చేస్తున్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, స్కాలర్‌షిప్‌లు అందక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లు రాక నిరుద్యోగులు నిరాశతో గోస పడుతుంటే, లీకేజీలు, ప్యాకేజీలతో కేసీఆర్ కుటుంబం భోగాలు అనుభవిస్తుందన్నారు. అవినీతి కుటుంబ పాలనతో అప్పులపాలు చేసిన దగాకోరు కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు విద్యార్థులంతా ఏకమై ఆగస్టు 01 హైదరాబాద్‌లోని పేరెడ్ గ్రౌండ్‌లో నిర్వహించే తెలంగాణ విద్యార్థి కదనబేరికి అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు చంద్రకుమార్, విజయ్, కర్ణాకర్, ఆంజనేయులుతోపాటు తదితరులు ఉన్నారు.

ఘన్‌పూర్ గ్రామపంచాయతీ ఇక లేదు మున్సిపాలిటీకి అడుగులు

- ఎన్నికల కంటే ముందే ప్రణాళిక సిద్ధం
- 13 మంది సర్పంచుల పాలనలో జరిగింది ఏమిటి
- మున్సిపాలిటీ తో జరిగేదేమిటి
- స్టేషన్‌ఘన్పూర్ పట్టణ ప్రజల కళా నెరవేరిందా
- మూడు గ్రామ పంచాయతీలు విలీనం
- పీఠంపై కూర్చోనున్నది ఎవరు

స్టేషన్‌ఘన్‌పూర్, జులై 29, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్టేషన్గన్పూర్ పట్టణ కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తారని చాలామంది కలలు కన్నారు. అయితే ఆ కలలన్నీ ఇన్ని రోజుల తర్వాత నిజం కాబోతున్నాయి స్వయంగా రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గత మూడు నెలల క్రితం వేలేరులో జరిగిన సభలో ప్రకటించారు. అయినప్పటికీ కొంత అనుమానాలు రేకెత్తాయి ఎందుకంటే మున్సిపాలిటీ కావాలంటే శివునిపల్లి ఘన్పూర్ రెండు పట్టణాలతో సా. ద్యం కాదని అధికారులు లెక్కలు వేసుకున్నారు. అయితే చాగల్లు గ్రామానికి చెందిన వారు కూడా దీనికి ఒప్పుకున్నట్లు స్వయంగా అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక కథా ముగిసినట్లే మూడు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు రానున్న ఎన్నికల కంటే ముందు మున్సిపల్ ఎన్నికలలో పాల్గొనవలసింది అయితే ఆ పీఠాన్ని మూడు గ్రామాలకు చెందిన నాయకులు ఎవరు దక్కించుకుంటారు అనేది ఒక ప్రశ్నలా మిగిలింది. ఇంతకీ మున్సిపల్ అయితే ఎంతమంది కౌన్సిలర్లను ఎంపిక చేసారు, రిజర్వేషన్ ఇలాగే కొనసాగుతుందా లేక మారుతుందా అనే సందేహాలు కూడా వెలువడుతున్నాయి.

సచివాలయాలు ఏర్పడిన తర్వాత..

స్టేషన్గన్పూర్ సచివాలయాలుగా ఏర్పడిన తర్వాత ఇక్కడి నాయకులు కలకోట కృష్ణమాచారి రామచందర్, రాఘవ రాజు, వెంకటరెడ్డి, సిహెచ్. రాయణరెడ్డి, సిహెచ్ జనార్దన్ రెడ్డి, చింత బచ్చ య్య, సచివాలయాల కింద పనిచేశారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామపంచాయతీలుగా నామకరణం చేయడంతో గట్టు చేరాలు, నీరటి ప్రభాకర్, గట్టు రాజయ్య, గోనెల భద్రమ్మ, ఇల్లందులప్రతాప్, పని చేశారు. మళ్లీ తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచి వలయాల పేరుతో పేరు మార్చడంతో తాటికొండ సురేష్ కుమార్ ఎన్నికై పనిచేస్తున్నారు. అయితే గత ఐదు సంవత్సరాల క్రితం మున్సిపల్ గా ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ తీర్మానాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. మున్సిపల్ గా ఏర్పడాలంటే కొంత ఓటింగ్ శాతం ఉండాలని ఆ ఓటింగు కు సరిపడా శివునిపల్లి, ఘన్పూర్ సరిపోడం లేదని తీర్మానని వెనక్కి పంపారు. దీంతో చాగల్లు గ్రామాన్ని కలుపుకొని వెళితే మున్సిపల్ మనకు తేలిక అవుతుందని, ఈ మూడు గ్రామపంచాయతీలను ఒప్పందం చేసుకుని మళ్లీ తీర్మానాన్ని పంపించాడతో స్వయంగా కేటీఆర్ ఏ ప్రకటన చేశారు. ఇటీవల కాలంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య కూడా రానున్న ఎన్నికలలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని, కావున మూడు గ్రామాలను కలుపుతూ ఎన్నికలు ఉంటాయని ఒక సమావేశంలో తెలిపారు. అదేవిధంగా నిన్న జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాజీ ఉపముఖ్యమంత్రి శాసనమండలి సభ్యులు కడియం శ్రీహరి సైతం ఎన్నికల కంటే ముందు మున్సిపల్ గా ఏర్పాటు అవుతుందని చెప్పడంతో నాయకుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచింది అయితే ఎన్ని కౌన్సిలర్లుగా విభజిస్తారు, నామినేటెడ్ పోస్టులు ఎన్ని ఉంటాయి, ఏ రిజర్వేషన్లు వస్తుందని ఆలోచనలో పడ్డారు. ఏది ఏమైనా స్టేషన్గన్పూర్ మున్సిపల్ కావడానికి అందరూ స్వాగతిస్తున్నారు. అయితే ప్రస్తుత ఉన్న భవనం సరిపోతుందా లేక ఇతర భవనానికి లోకి మార్చాల్సిన అవసరం ఉంటుందా ప్రభుత్వ స్థలంలో నూతన భవనాన్ని ఏర్పాటు చేస్తారా అనేది కూడా ఇది తేల్చాల్సిన అవసరం ఉంది. కానీ మొదటి మున్సిపల్ చైర్మన్ ఎవరు అదష్టాన్ని వరిస్తారో వేచి చూడాల్సిందే అని అన్నారు.

ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన

కాటారం, జూలై 29, మనం న్యూస్: కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మండలంలోని ఆటో డ్రైవర్లకు కాటారం సిఐ రంజిత్ రావు, ఎస్సై అభినవ్ ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనల తప్పనిసరిగా పాటించాలని, ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకునే క్రమంలో, దింపే క్రమంలో ఆటోలను రోడ్డు పక్కన ఆపి జాగ్రత్తలువహించాలన్నారు. భారీసౌండ్స్‌తో ప్రయాణించడం వలన వెనుక వచ్చే వాహనాల హారన్స్ వినిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆటో డ్రైవర్లు భారీగా హాజరయ్యారు.

కూలిన బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

టేకుమట్ల, జూలై 29, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం టేకుమట్ల, రాఘవరెడ్డి పేట మధ్యలో ఉన్న చలి వాగు బ్రిడ్జి మొన్నటి వర్షాల వల్ల కూలిపోయిన విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కలిసి కూలిపోయిన బ్రిడ్జిని సందర్శించారు. జరిగిన సంఘటనను గురించి పూర్తి వివరాలు తెలుసుకొని ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి నివేదికను సమర్పిస్తామన్నారు. మళ్ళీ అతి త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా కషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, టేకుమట్ల మండలంలోని ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ వ్యక్తులచే పారిశుద్ధ్య పనులు చేయించడం దారుణం

కాటారం, జూలై 29, మనం న్యూస్: కాటారం మండలంలోని చిదినేపల్లి గ్రామంలో ప్రైవేట్ వ్యక్తులచే గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పారిశుద్ధ్య కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్యాల శశికుమార్ శనివారం పారిశుద్ధ్య పనులు చేస్తున్న ప్రైవేట్ వ్యక్తులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా శశి కుమార్ మాట్లాడుతూ తాము కరోన వంటి ఆపత్కాలంలో ప్రాణాలను పణంగా పెట్టి పారిశుద్ధ్య పనులను చేసామని, ప్రభుత్వం మా డిమాండ్లను నెరవేర్చకుండా ప్రైవేటు వ్యక్తులతో పారిశుద్ధ్య పనులు చేయించడం దారుణం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

సైదా వారికుంట కబ్జా అవుతున్నా చోద్యం చూస్తున్న ప్రభుత్వాధికారులు

- రెవెన్యూ అధికారుల కనుసైగల్లో జరిగిందా?
- అధికార పార్టీ నాయకులని పట్టించుకోవడం లేదా

స్టేషన్గన్పూర్, జులై 29, మనం న్యూస్ : ఘనపూర్ మండల కేంద్రములో ప్రభుత్వ భూమి సైద వారి కుంట కబ్జా అధికార పార్టీ నాయకులు కబ్జా చేస్తున్న పార్టీ ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం చోద్యం చూస్తున్నారు. ముఖ్యంగా కొందరు అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అండదండలతో కోట్ల రూపాయలు విలువ ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పట్టించుకోక పోవడం సీగచేటు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిపాక సతీష్ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన సైదవారి కుంటను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పేద ప్రజలు ఎవరైనా ఇల్లు కట్టుకోవడానికి 80 గజాల జాగా అవుకుంటే వెంటనే అధికారులు చర్యలు తీసుకుంటారు. మరి నేడు కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా స్థానిక రెవెన్యూ అధికారులు ఆర్డీవో కానీ ఏం ఆర్ఓ, కాని ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆంతర్య మెంటి అని కడియం శ్రీహరి ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నించారు. రాజయ్య ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేసి వెంటనే అక్రమ కట్టడాన్ని అపి వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని, కాంగ్రెస్ డిమాండ్ చేయుచున్నది అని చెప్పారు. అదేవిధంగా పట్టణ కేంద్రంలో ప్రభుత్వ భూముల వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని వారన్నారు. స్థానిక తాసిల్దార్ అధికారులు వెంటనే ప్రభుత్వ స్థలాలను గుర్తించి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అట్టి స్థలాలలో ప్రభుత్వ అనుమతి లేకుండా లేక ప్రైవేటు వ్యక్తులు ఆక్రమణ చేసుకుంటే వెంటనే వాటిని తొలగించి నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులే అధికార పార్టీకి కొమ్ము కాయడం సరైన విధానం కాదని ప్రజల పక్షాన నిలవవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ప్రభుత్వాలు వస్తూ పోతుంటాయి అధికారులు మాత్రం ప్రజల పక్షాన ఉండాలని ప్రజలకు కావలసిన వనరులను అందించాలని వారు హితో పలికారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కొలిపాక సతీష్ తెలిపారు. రిజర్వాయర్ లో పూజలు అలాగే ఘనపూర్ మండల పరిధిలోని రిజర్వాయర్ నిండి మత్తడి పోయడంతో గంగా నదిలో పసుపు, కుంకుమ, పూలు చల్లి మంత్రులు డాక్టర్ తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరి పూజలు చేయడం జరిగింది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి, అప్పటి జిల్లా బారి నిటి పారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య వల్లనే రిజర్వాయర్ ఏర్పాటు చేశారు. ఇప్పుడున్నమాజీ ముఖ్యమంత్రులు రాజయ్య, కడియం శ్రీహరి, కనీసం ముళ్ళ చెట్లు తీసివేయక పోవడం రోడ్డు బాగు చేయక పోవడం బాధాకరం ఈ సమావేశంలో బిసిసెల్ జిల్లా జాయింట్ కో ఆర్డినేటర్ కోలా శ్రీనివాస్ గౌడ్, పోలేపల్లి సంపత్ రెడ్డి, మల్లేశ్ యాదవ్, శివునిపల్లి అధ్యక్షులు రాము, పొన్న శేఖర్, కుంభం ఉపేందర్, జంపాల శ్రీనివాస్, గుర్రం సోమయ్య, కలకోలా రఘు, చికెన్ శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య, గట్టయ్య, పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరిక

నర్సంపేట, జూలై 29, మనం న్యూస్ : నియోజకవర్గంలోని ఖానాపురం మండలంలో రాగంపేట, కొత్తూరు గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి అభివద్ధి సంక్షేమ రంగంలో ప్రజలు అభివద్ధి చెందుతారు అనుకుంటే ఆశ నిరాశలు చేసి ప్రజలతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆటలాడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరుద్యోగులు పోరాడితే విద్యార్థులు, నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకుంటే చెలించిన సోనియమ్మ ప్రత్యేక రాష్ట్రం ఇస్తే వచ్చిన రాష్ట్రంలో ప్రజలకు ఏమి అభివద్ధి చేయక కేవలం కెసిఆర్ కుటుంబమే అభివద్ధి చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలను నట్టేట ముంచే ప్రయత్నం చేసిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకొని రైతులకు, నిరుద్యోగులకు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని అన్నారు. కొత్తూరు, రాగంపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీకి అభిమానులై కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమని వచ్చిన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించిన వారిలో కొత్తూరు బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు కోరే రాములు, వల్లే రవితో పాటు 31 కుటుంబాలు, రాగం పేట గ్రామం నుండి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరాబోయిన సంతోష్ కుమార్, బైరబోయిన నరేష్ లను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాద్, సిరియా నాయకులు పరుచూరి రత్నాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాఖమూరి ముఖేష్, ఖానాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల బిక్షం రెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పల్నాడు శ్రీనివాస్, వార్డు సభ్యుడు కందుల సాంబయ్య, మజ్జిగ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అసమర్థత కంటికి కనబడుతుంది

- పలు కుటుంబాలను పరామర్శించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా

లింగాల ఘనపురం, జూలై 29, మనం న్యూస్ : సంవత్సరాలు గడుస్తున్నా కుందారం, పటేల్‌గూడెం గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం లేదని దీనికి ఎమ్మెల్యే రాజయ్య అసమర్థతనే నిదర్శనం అని టిపిసిసి రాష్ట్రప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర అన్నారు. శనివారం మండలంలో ఇటీవల మతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను శనివారం ఆమె పరామర్శించారు.ఆమె వెంట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నరసింహులు, రాష్ట్ర యువజన నాయకులు దిలీప్ రెడ్డి, లింగాజీ, సదానందం గౌడ్, బీ మరాజు, సర్పంచ్ విజయ మనోహర్, ఎంపిటిసి బిక్షపతి, చిటుకుల వెంక టేశ్వర్లు, పసునూరు ఉపేందర్, జోగు పరశురాములు, అన్నపురం అంజయ్య, సల్ల సత్యం తదితరులు ఉన్నారు.

తక్షణమే బ్రిడ్జి నిర్మించాలి

జనగామ పాలకుర్తి రహదారిలోని పటేల్ గూడెం పటేల్ గూడెం క్రాస్ రోడ్ లోని కాజ్‌వే పై బ్రిడ్జి నిర్మించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరా డిమాండ్ చేశారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే రోడ్డంపై బ్రిడ్జి నిర్మించకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం ఎమ్మెల్యే రాజయ్య అసమర్థత పాలనకు నిదర్శనం అన్నారు.

డ్రోన్ కెమెరాలతో మృతదేహాల సెర్చ్

- తాడిచెర్ల నుండి వల్లెంకుంట వరకు తిరుగుతున్న డ్రోన్ కెమెరాలు
- మృతదేహాల గుర్తింపు కోసం కొయ్యూరు పోలీసుల ముమ్మర గాలింపులు

మల్హార్, జూలై 29, మనం న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మోరంచ వాగు ఉగ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే. మోరంచలో గల్లంతైన వారికోసం కొయ్యూరు పోలీసులు, టెక్నీషియన్స్ కలిసి డ్రోన్ కెమెరాలతో మనేరుపై సెర్చ్ చేస్తున్నారు. శనివారం తాడిచెర్లలో జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాటారం సిఐ రంజిత్ రావు, కొయ్యూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో మానేరు పరివాహక ప్రాంతాలను జల్లెడ పట్టారు. తాడిచెర్ల నుండి మల్హారం, పివీ నగర్, వల్లెంకుంట వరకు మానేరు పై మతదేహాలను గుర్తించేందుకు డ్రోన్లతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్సై నరేష్ మాట్లాడుతూ. మోరంచవాగులో గల్లంతైన వారిని గుర్తించడం కోసం డ్రోన్ కెమెరాల సాయంతో మానేరు పరిసరాలను సెర్చ్ చేస్తున్నట్లు తెలిపారు. మానేరు శివారు ప్రాంతాల్లో గుర్తుతెలియని మతదేహాలను ఎవరైనా చూస్తే వెంటనే కొయ్యూరు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

నర్మ, జూలై 29, మనం న్యూస్ : మండలంలోని గండి రామారం గ్రామానికి చెందిన తుప్పుడు సమ్మయ్య 60 అనారోగ్యంతో బాధపడుతూ పది రోజుల క్రితం మరణించగా శనివారం దశదినకర్మ సందర్భంగా ఆరుట్ల దశమంత రెడ్డి సహకారంతో అందించిన 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దేశమంతా రెడ్డికి, బిజెపి నాయకులకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చెవుల రాజు, నాయకులు మెతుకు సిద్ధులు, పండుగ సురేష్, గద్ద రవి, తప్పుడు గణపతి, కొమురయ్య, ముఖ్యరాజు, కూకట్ల నగేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి పరిరక్షణకై అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

హన్మకొండ, జులై 29, మనం ప్రతినిధి : ఆర్‌టిసి పరిరక్షణ కోసం హన్మకొండ సుందరయ్య భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నార ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి ప్రజారవాణ వ్యవస్థను కాపాడాలి, రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు మొత్తం విడుదల చేయాలి ఆర్‌టిసి కార్మికులకు ప్రభుత్వం రాయితి లు ఇవ్వాలి ప్రభుత్వం ఇవ్వాల్సిన మొత్తాలను విడుదల చేయాలి కార్మికులపై పని ఒత్తిడి తగ్గించాలి ఆర్‌టిసి కార్మిక భద్రత కొనసాగించాలి ఆర్‌టిసి డ్రైవర్ కండక్టర్ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి ఆ ర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే జరపాలి ఆర్‌టిసి వేతన సవరణలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు కర్రె బిక్షపతి, టిడిపి నాయకులు శ్యాం సుందర్, బిసి నాయకులు కష్ణ, న్యూ డెమోక్రసీ నాయకులు అజ్పారావు, ఐఎన్‌టియుసి నాయకులు కూర వెంకట్, ఆర్‌టిసి నాయకులు బిఎన్ చారి, ఎల్లయ్య, ఏ రాజేందర్, సుధాకర్, మధు కర్, రాజేందర్, మురళి రఘుపతి, పల్లె రాహుల్ రెడ్డి, పల్లకొండ సతీ ష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తార్పలిన్ కవర్లు పంపిణీ

హనుమకొండ సుబేదారి, జులై 29, మనం న్యూస్ : ఇటీవల కురిసిన బారి వర్షాలకు హన్మకొండ జిల్లా దామెర మండలం లోని కోగిల్వాయి గ్రామంలో దెబ్బతిని కురుస్తున్న ఇండ్లు, గుడిసెలను హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం శనివారం సందర్శించి హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున గుడిసెలకు, పాత ఇండ్లపైన కప్పుకోవడాని రెడ్ క్రాస్ తార్పలిన్ కవర్లను వద్దులకు, నిరుపేద దినసరి కూలీలకు పంపిణి చేయడం జరిగింది. ఈ పంపిణి కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా పాలక వర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, బాత్తెటి హరిప్రసాద్ పాల్గొని రెడ్ క్రాస్ విపత్తు నిర్వహ సెల్ ద్వారా బాధితులకు రెడ్ క్రాస్ తార్పలిన్ కవర్లను అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జంగిలి నాగరాజ్, జంగిలి రాజేందర్, చుక్క మహేందర్, జంగిలి రవి, రాజు, గాజా శ్యామ్, మొగిలి, రవీందర్, రెడ్ క్రాస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట పంచాయతీ కార్మికుల నిరసన

- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.. వేతనాలు పెంచాలి.. పర్మినెంట్ చేయాలి
- సీఐటీయూ డిమాండ్

తాండూరు, జూలై 29, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కేంద్రంలో 24వ రోజు సమ్మె ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు, తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు వచ్చే నెల 3 నుండి ప్రారంభం అవుతున్నాయి కాబట్టి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారంచేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిని అందర్ని పర్మినెంట్ చేయాలని పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్ నియమించాలని ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం అందించాలని పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు జేఏసీ ఆధ్వర్యంలో జూలై 6 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టింది వివిధ రకాల కేటగిరీలను రద్దుచేసి కలం పట్టిన కారోబార్ బిల్ కలెక్టర్లను ఆత్మ గౌరవం దెబ్బతీస్తుంది సిబ్బంది నైపుణ్యాన్ని లేని పనులు చేయించ డంతో అనేక ప్రమాదాలు జరిగి ప్రణాళి కోల్పోతున్నారు గ్రామ పంచా యతీలలో కొత్త ట్రాక్టర్లు వచ్చిన తర్వాత పంచాయతీ కార్మికులతో డ్రైవింగ్ చేయించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా పెరుగుతున్నాయి ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పర్యాయం చెల్లించడం లేదు ఫలితంగా కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి మల్టీపర్పస్ విధానం రద్దుచేసి పాత విధానం కొనసాగించి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, కార్మికుల తొలగింపులు ఆపాలి పనిలో నుండి తొలగించిన కార్మికులను తిరిగి వీధుల్లోకి తీసుకొని వేతనాలు ఇవ్వాలి నీ డిమాండ్ చేస్తున్నాము పై డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు రాష్ట్రవ్యాప్త సమ్మె ఉధృతంగా కొనసాగుతుందని పిలుపునిస్తున్నాము కార్మికులపై అధికారుల నాయ కుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తాండూర్ సీనియర్ నాయకులు భీమయ్య మండల అధ్యక్షులు శాంతమ్మ వెంకటమ్మ జిలాని భీమయ్య రవి నరసింహులు జగన్ కిష్టప్ప బషీరాబాద్ మండల అధ్యక్షులు శ్యామప్ప నరేష్ లక్ష్మి చందు పెద్దముల్ మండల శ్రీనివాస్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలని వినతి

పరిగి, జులై 29, మనం న్యూస్: ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న భారీ వల్ల పలు గ్రామాల్లో ఇల్లు కూలిపోయాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాం రెడ్డి అన్నారు పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరుశురాం రెడ్డి ఆర్డీవో మరియు తాసిల్దార్ కు ఈ విషయంపై వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు కూలిపోయి నిరాశ్రయులైన వారికి ప్రభుత్వం సాయం అందజేయాలని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరుశురాం రెడ్డి కోరారు.

భారీ వర్షాలతో పంటల నష్టం

పరిగి, జూలై 29, మనం న్యూస్: కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురవడంతో రైతులు నష్టపోయారు పరిగి సబ్ డివిజన్లోని పరిగి దోమ కులకర్ల చౌడూరు పూడూరు మండలాలలో అన్ని పంటలకు నష్టం వాటిల్లింది కలము వానలు లేటు కురవడంతో లేటుగా విత్తనాలు ఆలస్యంగా వేయడంతో విత్తనాలు మొలక దశలో ఉండడంతో ఎడతెరపు లేని వర్షాలు కురువడంతో మలక దశలోనే నీరు పట్టి మురిగిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు

భవిష్యత్ తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, జూలై 29, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,సమక్షంలో వికారాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ యువనాయకులు జలీల్, షైబాద్, ఇస్మాయిల్, ముజ్జు, బస్వర్ మరియు వారి అనుచరులు 40 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డీఎస్పీ శేఖర్ గౌడ్

యాలాల, 28 జూలై, మనం న్యూస్: యాలాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జుంటుపల్లి శ్రీరామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం డీఎస్పీ శేఖర్ గౌడ్, సకుటుంబంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డిఎస్పి శేఖర్ గౌడ్ కు శాలువా కప్పి భగవంతుని తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఎంత నియమ నియమాలతో ఉంటామో అదేవిధంగా భగవంతుని సన్నిధానంలో కూడా అంతే నియమ నిష్ఠలతో ఉంటానన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి దైనందిన జీవితంలో కొంత సమయాన్ని భగవంతునికి సేవ చేసుకునేందుకు వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరిపై ఆ శ్రీరామచంద్ర స్వామి కృపా కటాక్షం ఉండాలని కోరుకుంటు న్నానన్నారు.

తెలంగాణ తొలి మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారీని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భూజంగారెడ్డి, జగదీశ్వరులు చారిలు మర్యాదపూర్వకంగా కలిశారు.

– ఎల్బీనగర్, జూలై 29, (మనం న్యూస్)

ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన యువసేన సభ్యులు
- తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ వివరణ

తాండూరు, జులై 29 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ జన్మదినం సందర్భంగా తాండూరులో పెట్టిన ఫ్లెక్సీల ధ్వంసం రాజకీయ వివాదంగా మారింది. కావాలనే చింపేసిన గుర్తుతెలియని వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ స్థాయితో పాటు జిల్లా స్థాయి వరకు ఫిర్యాదులు వెళ్లాయి. రోజు రోజుకు వివాదం ముదురుతోంది. వివరాల్లోకి వెళితే.. ఈనెల 27న తాండూరులో తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ జన్మదినం సందర్భంగా అంతకు ముందు రోజు రాత్రి తాండూరు పట్టణంతో పాటు బషీరాబాద్ మండలంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. రాత్రి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మరుసటి రోజు ఉదయం వరకు గుర్తు తెలియని వ్యక్తులు చింపేశారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటనపై శుభప్రద్ పటేల్ యువ సేన సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. అదే రోజు తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. తాజాగా శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డిని శుభప్రద్ పటేల్ యువసే సభ్యులు కలిసి మరోసారి ఫిర్యాదు చేశారు. నిందితులను త్వరగా గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీని కలిసిన వారిలో శుభ ప్రద్ యవసేన అధ్యక్షుడు భాను ప్రసాద్, సభ్యులు కుర్వ బాలు, రాము గౌడ్, విజయ్, నరేశ్ గౌడ్, చందు, సచిన్, శ్రీశైలం తదితరులు ఉన్నారు. మరోవైపు తాండూరు పట్టణ పోలీస్టేషన్తో పాటు బషీరాబాద్ మండల పోలీస్టేషన్లో యువసేన సభ్యులు చేసిన ఫిర్యా దుపై విచారణ చేపట్టేందుకు కోర్టు అనుమతిని కోరినట్లు తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంఘటన కూడా తాండూరు రాజకీయాల్లో చర్చనీ యాంశంగా మారింది. ఈ ఫ్లెక్సీ వివాదం ఇంకెంత దూరం వెళుతుందో అని పలువురు గుసగుసలాడుకుంటున్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్ల కాలనీ వాసులకు ఇబ్బందులు

- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

ఎల్బీనగర్, జూలై 29, (మనం న్యూస్): హయత్ నగర్ డివిజన్లోని కుమ్మరి కుంట కట్టపై కేవలం మట్టిరోడు ఉండడంతో వర్షాలు పడిన ప్రతిసారి గుంతలు ఏర్పడి పరిసరాల కాలనీ వాసుల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారింది స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ నుండి సాహెబ్ నగర్, బిఎన్ రెడ్డి మరియు దాదాపు 25 కలనిలకు ఇదే ప్రధాన రోడ్డు మార్గం అవ్వడంతో నిత్యం వందల కొద్ది వాహనాలు కట్ట పైనుండే ప్రయాణిస్తుంటాయని గతా రొండు మూడు రోజులగా కురిసిన భారీ వర్షాలకు కట్ట పై ఉన్న రోడ్ మొత్తం గుంతలు ఏర్పడి వాహనదారులకి ఇబ్బందికరంగా మార డంతో నేడు కుమ్మరి కుంట చెరువును కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతా రొండు సంవత్సరాలుగా కుమ్మరి కుంట కట్టపై రోడ్డు నిర్మాణం కోసం అనేకసార్లు అధికారులకు వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఇంతవరకు వారి నుండి కనీస స్పందన లేదని కావున అధికారులు ఇప్పటికైనా స్పందించి కుమ్మరి కుంట కట్టపై రోడ్డు నిర్మాణం ఏర్పాట అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు వార విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరిసరాల్లో కాలనీ వాసులు రామకృష్ణ పస్పరి బిక్షపతి, రామకృష్ణ కిషోర్, వెంకట్ రెడ్డి నరసింహ భాజపా డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, సెన్సార్ బోర్డ్ సభ్యులు అప్పారావు, మధు, శక్తి సింగ్, లక్ష్మణ్, బీజేవైఎం అధ్యక్షులు ప్రేమ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో ఘనంగా మొహర్రం పండుగ

బషీరాబాద్, జూలై 29, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో శనివారం రోజు వివిధ గ్రామాలలో బషీరాబాద్ నీళ్లపల్లి నావల్గా మైల్వార్ క్యాధ్గిర గంగ్వార్ నవాంధ్గి ఎక్మాయి పలు గ్రామాలలో మొహ ర్రం పండుగ ఘనంగా జరుపుకున్నారు అదేవిధంగా జీవన్గి గ్రామంలో కులమత బేధాలు లేకుండా సామరస్యంగా మహిళలు భారీ ఎత్తున పాల్గొని ఆశన్న ఉష అన్న బొడ్డెమాలతో పురుషులు అలైచుట్టు పాటలు పాడుకుంటూ కేరింతలు కొడుతూ ఆనందస్థంతో మత పెద్ద గ్రామ పెద్దలు యువకులు పీర్లను తీసుకువెళ్లి ఆనందంతో పాటలు పాడుకుం టూ కాగ్న నది దగ్గర వెళ్లి పూజలు ముగించుకొని ఘనంగా పీర్ల పండుగ జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు గ్రామ పెద్దలు గ్రామ యువకులు భారీ ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది.

ఘనంగా మొహర్రం ఉత్సవాలు

- హాజీపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణ

యాలాల, జూలై 28, మనం న్యూస్: యాలాల మండల వ్యాప్తంగా మొహర్రం ఉత్సవాలు ఘనంగా శనివారం జరిగాయి. వివిధ గ్రామాలలో ఉత్సవాలను నిర్వహించారు. మండల పరిధిలోని హాజీపూర్ గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నా భూతో నా భవిష్యత్తు అన్న విధంగా ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో మొహర్రం వేడుకలు నూతన శోభను సంతరించుకున్నాయి. సర్పంచ్ శ్రీనివాస్ గ్రామ ప్రజలతో కలిసి నృత్యాలలో పాల్గొని ఉత్సవాలకు నూతన శోభను అందించారు. కిష్టాపూర్ గ్రామం నుండి వచ్చిన పీర్లు గ్రామ చావడిలో అలాయ్ బలాయ్ చేసుకొని అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం కుల మతాలకతీతంగా మొహర్రం, దసరా మొదలగు ఉత్సవాలను హిందూ ముస్లింలందరూ కలిసి గ్రామంలో నిర్వహించుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ఈ విధంగా ఉత్సవాలను నిర్వహించుకొని అందరికీ ఆదర్శంగా నిలుస్తామన్నారు. మొహర్రం ఉత్సవాలకు సహకరించిన గ్రామ ప్రజలకు, నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాన న్నారు. ప్రజా శ్రేయస్సును కాంక్షించి రాజకీయాల్లోకి రావడం జరిగింద న్నారు. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామ అభివృద్ధికి అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

శ్రీనివాసులుకు ఎల్ఐసీ ఎక్సలెన్స్ అవార్డు

ఎల్బీనగర్, జూలై 29, (మనం న్యూస్): ఎల్ఐసీ వ్యాపార రంగంలో అద్భుత ప్రతిభ కనబరిచినందున కస్తూరి శ్రీనివాసులు ఎల్ఐసీ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారూ. ప్రముఖ రచయిత, సినీ రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్, మోటివేషన్ స్పీకర్, ఇన్ఫాక్ట్ ఫౌండర్ గంపా నాగేశ్వరరావుల చేతుల మీదుగా అవార్డును రమేష్ స్వీకరించారు. ఎల్ఐసీ ఫ్రాస్ట్రాక్ ఎండీఆర్టీ నిర్వహించిన రెండు రోజుల శిక్షణా సెషన్ లో అయన పాల్గొన్నారు. హబ్సిగూడ బ్రాంచ్(సీబీ-12) అడ్వైజర్ శ్రీనివా సులు ప్రస్తుతం పని చేస్తున్నారు. అవార్డు పొందడంలో పాలసీ దారులే కారణమని, అందుకు సహకరించిన పాలసీదారులకు కృతజ్ఞతలు తెలిపారు.

నాగోల్ అయ్యప్ప కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, జూలై 29, (మనం న్యూస్): ఈ రోజు ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నాగోల్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ నందు పర్యటించడం జరిగింది.దానిలో భాగంగా పక్క కాలనీ నుంచి వచ్చే వరద నీరు డ్రైనేజీల కలవడం వల్ల డ్రైనేజీలు పొంగిపొర్లడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే కరెంటు వైర్లు కూడా క్రిందికి వేలాడడం జరుగుతుంది తెలిపారు. కావున నూతన డ్రైన్స్ నిర్మాణం చేయాలని కాలనీ వాసులు కోరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి కాలనీ డ్రైన్స్ కొన్ని సంవత్సరాల క్రింద వేయడం వల్ల డ్రైన్స్ వ్యవస్థ సరిపోక పొంగిపొర్లుతున్నాయి అని తెలిపారు. కావున అట్టి డ్రైన్స్ స్థానంలో నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే కరెంటు వైర్లు వేలాడకుండా సరి చేస్తామని తెలిపారు.వరదనీటి ప్రభావం వల్ల కొన్ని ఇండ్లలోకి నీరు రావడం జరిగింది అని తెలిపారు.నూతన డ్రైన్స్ నిర్మాణం వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని హామీ ఇచ్చారు.అట్టి నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల్లో ఎత్తుపల్లాలు సరిగ్గా చూసుకొని పనులు ప్రారంభం చేయాలని అధికారులకు సూచించారు. గతంలో చిన్నపాటి వర్షానికి ఇట్టి కాలనీ మునిగి పోవడం జరిగేది. ఎస్.ఎన్.డి.పీ.పనులు చేయడం వల్ల కాలనీ వాసులకు వరదనీటి ముంపు నుంచి విముక్తి లభించింది అని తెలిపారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మీకు మేము మా అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, డివిజన్ బారాస పార్టీఅధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, సతీష్, రమేష్, నర్సింహాచారి, గౌరీ, వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మారెడ్డి

తాండూర్ టౌన్, జూలై 29, (మనం న్యూస్): తాండూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్, రుద్రారం లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలో చేరారు. శనివారం ఢిల్లీ లోని బిజెపి పార్టీ కార్యాలయం లో తెలంగాణ బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి, డీకే అరుణ, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ప్రకాష్ జవదేకర్ సమక్షంలో బిజెపి పార్టీలో లక్ష్మారెడ్డి చేరారు. ఆయన వెంబడి వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మరియు రాష్ట్ర బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన

హుజూర్‌నగర్, జూలై 29, మనంన్యూస్ః హుజూర్‌నగర్ నియోజక వర్గ అభివృద్ధి కొరకు ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అమరవరం గ్రామంలో రూ. 96లక్ష రూపాయలతో మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... నియోజ కవర్గ వ్యాప్తంగా ప్రమాధకరంగా ఉన్న 7 వంతెన నిర్మాణ పనులకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించానని రానున్న 4నెలలలో వంతెన నిర్మాణాలు పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అన్నెం శౌరిరెడ్డి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ.... గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామసర్పంచ్ కీత జ్యోతిరామారావు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మూడున్నర సంవత్సరాల పాలన కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ తయారు చేసిన డోర్ స్టిక్కర్లను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పురాతన వేదాల్లో ధర్మం నాయ్యం దాగి ఉంది

ఆత్మకూర్ (ఎస్), జూలై 29 (మనం న్యూస్)ః మాన మనుగడకు ముందే వేద ధర్మ శాస్త్రాలు ఉన్నాయని వాటిని ఆదర్శంగా తీసుకొని నేటి సమాజంలో చట్టాలు న్యాయ విధానం అమల్లోకి వచ్చాయని సూర్యాపేట సీనియర్ సీవిల్ జడ్జీ జిల్లా లీగల్ సర్వీస్ ఆథారిటి సెక్రటరీ పి. శ్రీవాణిశరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయాన్ని జడ్జి దంపతులు వచ్చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాత్మికత మనిషజ జీవన విధానం సక్రమ మార్గంలో నడుచుకునేందుకు దోహద పడుతుందన్నారు. వేధాలు పురాణ చరిత్రల్లో మనిషి మనుగడ నడవడికల గురించి సంక్షి ప్తంగా ఉన్నాయన్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకస్వాములు వేదాంత రంగాచారి పూర్ణకుంభంతో జడ్జి దంపతులకు స్వాగతం పలికారు. తదుపరి అర్చన తార్థత తీర్థ ప్రసాదాలు అందించి పట్టు వస్త్రములతో వారికి వేధ ఆశీర్వచనం వేశారు. జడ్జి దంపతులు ఇంతటి పురాతన ఆలయాన్ని దర్శించటం ఎంతో సంతోషంగాఉందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎస్ఐ వెంకట్‌రెడ్డి, తమ సిబ్బందితో జడ్జి దంపతులకు స్వాగతం పలికారు.

ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

తిరుమలగిరి, జూలై 29 (మనం న్యూస్)ః తెలంగాణ సమగ్ర శిక్షణ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆసంఘం ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మండల కేంద్రంలోని శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యాంసోమేష్, సుష్మిత, కవిత, సత్యనారాయణ,రేణుక పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి తోడ్పడాలి

నాగారం, జూలై 29 (మనం న్యూస్)ః మండల అభివృద్ధికి అధికారులందరూ తోడ్పడాలని అన్ని వర్గాల అభివృద్ధియే ప్రభుత్వ లక్షమని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కూరం మణివెంకన్న అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నియోజక వర్గంలో గృహలక్ష్మి పథకం కింద మహిళల పేరు మీద సొంతింటి నిర్మాణ కోసం రూ.3లక్షల రూపాయాలతో మూడు వేల ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1100మందికి దళిత బంధు 1000మందికి బీసీ రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆనంతరం వివిధ శాఖల చేపట్టిన పనులపై ఆయా అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్, పీఏసీఎస్ చైర్మన్‌లు పాలేపు చంద్రశేఖర్, గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ యారాల రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో జి. శోభారాణి, డీఈలు పిచ్చయ్య, కొండయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చేస్తున్న సీఎం కేసీఆర్

తిరుమలగిరి, జూలై 29 (మనం న్యూస్)ః ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడైనా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించి అమలు చేస్తారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో వీఆర్ఏల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేలు చేసి వారి కుటుంబాలలో వెలుగు నింపాలని చెప్పారు. తాత్కాలిక హామీలు ఇచ్చి వదిలివేయకుండా ఏపని చేసిన శాశ్వతంగా ఉండే విధంగా ఆలోచించి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24గంటల విద్యుత్తు, రైతులకు రైతుబంధు రైతు బీమా వంఇ శాశ్వత పరిష్కారాలు చేస్తున్నారని తెలిపారు. వీఆర్ఏలకు పేస్కేలు కల్పిస్తూ జీవో 81 విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్కు వీఆర్ఏల కుటుంబాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపుతున్నామని వీఆర్ఏల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ దాసరి వీరన్న తెలిపారు. జీవో అమలు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధాన్యవాదలు తెలిపారు. ఈకార్యక్రమంలో వీఆర్ ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనపెల్లి నాగమల్లేష్, మండల అధ్యక్షులు పల్లెర్ల వెంకన్న, మేకల యాదగిరి, దాసరి రమేష్, లింగయ్య, ఆశోకక్, వినోధ్‌రెడ్డి, జహంగీర్, మహబూబ్ అలీ, సైదులు, మాదవి, అనిత, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ భవనానికి మంత్రి శంకుస్థాపన : గ్రంథాలయ చైర్మన్

సూర్యాపేట టౌన్ జూలై 29 మనం న్యూస్ః రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి త్వరలో టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ నూతన భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు గౌరవ సలహాదారులు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విఘ్నేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటి యూనియన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యూనియన్ సభ్యులు ఐకమత్యంతో ఉండి తమ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలని, తద్వారా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారినే మెకానిక్‌లుగా తీసుకోవాలని సూచించారు. జీవిత బీమా రూ. 5 లక్షలను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నూతన పట్టణ అధ్యక్షుడు అన్నమయ్య, ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల కృష్ణ, కోశాధికారి షేక్ మస్తాన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు సోమేష్, యూసుప్ ఖాన్, మూర్తి, వెంకటేశ్, సురేందర్, శ్రీను, సుదర్శన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హైదారాబాద్ డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకెళ్లాలి : పటేల్

సూర్యాపేట టౌన్ జూలై 29 మనం న్యూస్ః ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను నియోజవర్గ వ్యాప్తంగా గడపగడపకు చేరాలే ప్రజలందరిని చైతన్య పరిచేందుకు పాదయాత్ర మొదలు పెడుతున్నామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జె గార్డెన్‌లో ఆ పార్టీ ముఖ్య నేతలతో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయంలో పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలతో పాటు డిక్లరేషన్‌ను గడపగడపకు వివరిస్తామని తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఆగడాలను ప్రజలముందు ఉంచుతామని, గడిచిన 9 సంవత్సరాలలో సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేసిన అవినీతిని ప్రజలకు చెబుతామని, కాంట్రాక్టర్‌లను బినామీలుగా చేసుకుని మంత్రి కోట్లకు పడగెత్తాడని విమర్శించారు. అభివృద్ధి పేరా అవినితీ, అక్రమాలను చేస్తు పబ్బం గడుపుతున్నారాని ఎద్దేవా చేశారు. సూర్యాపేట అభివృద్ధిని చేశానని ప్రగల్భాలు పలికే మంత్రి బహిరంగ చర్చకు సిద్ధమాఅని పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పెన్షన్, డబుల్ బెడ్‌రూమ్, రుణమాఫీ, దళితులందరికి దళిత బంధు ఇచ్చడానిప్రశ్నించారు. కనీసం తెల్ల రేషన్‌కార్డునైన మంజురు చేశారాని, రూ. 7వేల కోట్లతో అభివృద్ధి చేశానన్న మంత్రి స్వేత పత్రం విడుదల చేసి, ప్రజల ముందు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, గట్టు శ్రీను, షఫీఉల్లా, శనగానిరాం బాబుగౌడ్, ఫరూక్, సైదులు, రాంబాబు, సంజీవ, పిల్లల రమేష్‌నా యుడు, రవి నాయక్, రమణారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంతో ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి

తిరుమలగిరి, జూలై 29 (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాల అమలు చేస్తునే ప్రత్యేక పథకాలతో వివిధ వర్గాలకు లబ్ది చేకూరే విధంగా కృషి చేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం ఎంపీపీ నెమరగొమ్ముల స్నేహలత అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసరా పెన్షన్లు, ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి వంటి పథకాలతో పాటు దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణి వంటి కార్యక్రమాలు అమలు చేస్తూ వివిధ వర్గాలకు లబ్ది చేకూర్చుతున్నారని చెప్పారు. దళిత బంధు తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలానికి పూర్తి స్థాయిలో దళితులందరికి 10లక్షల చొప్పున 2223 మందికి అందజేశామని చెప్పారు. మిగిలిన మండలాల్లో దళితులకు యూనిట్లు అందించడానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. గృహలక్ష్మి పేరుతో సొంత ఇళ్లు జాగా ఉన్న వారికి ఈపథకం కింద మూడు లక్షల రూపాయలు అందజేస్తామని చెప్పారు. గొల్ల కురుమలకు గొర్రెల పంపిణి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విద్య, వైద్య పరంగా గ్రామీణ ప్రాంత పేదలకు విద్య వైద్యం అందించే విధంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ఈసమావేశంలో మార్కెట్ ఛైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి, పీఏసీఎస్ ఛైర్మన్ పాలేపు చంద్రశేఖర్, జడ్పీటీసీ దూపటి అంజలి, ఎంపీడీవో ఉమేష్‌చారి, ఎంపీటీసీలు సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్‌నగర్, జూలై 29, మనం న్యూస్ః పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బాలుడికి ఎ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా శనివారం జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందించి బ్లడ్‌డోనర్ కిషోర్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఎ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు కిషోర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ నిర్వహకులు పినపారాళ్ళ వంశీ, సాయి, శివశంకర్‌లు వమాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

ట్యాంక్‌బండ్ పరిసరాలు అధ్వానంగా మారి తీవ్ర ఇబ్బందులు

సూర్యాపేట టౌన్ జూలై 29 మనం న్యూస్ః ట్యాంక్ బండ్‌ను అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, దాని చుట్టుపక్కల ప్రదేశాలు అధ్వానంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడంలేదని 30వ వార్డు కౌన్సిలర్ పల్స మహాలక్ష్మీ అన్నారు. శనివారం వార్డులలో పేరుకుపోయిన చెత్త, కంప చెట్లు, మురికి వాసన, పందులతో ఇక్కడి ప్రజలు పడుతున్న అవస్థలను సెల్ఫి విత్ ట్యాంక్ బండ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాత్రి పూట ఇక్కడ విషపురుగులతో నిద్రపోలేని పరిస్థితి ఉందని, ఓట్లకొరకు ట్యాంక్ బండ్‌ను చూపెట్టే మంత్రికి పక్కన ఉన్న ప్రజల బాధలు కనబడటంలేదన్నారు. ఇకనైన వార్డు ప్రజల అవస్థలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు పల్స మల్సూర్, కర్నాటి కిషన్, సలిగంటి వీరేంద్ర, నరసింహ, పోలగాని ధనుంజయ్, సైదులు, క్రాంతి, అంజన్, లక్ష్మణ్, సతీష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతి రూపం మొహర్రం

పెన్‌పహాడ్ జూలై 29 మనం న్యూస్ః త్యాగానికి ప్రతిరూపం మొహర్రం పండుగని, భిన్నమతాల ఐక్యమత్యం తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రధాయలకు నిదర్శనం ఈ పండుగని జడ్పీటిసి మామిడి అనిత అన్నారు. శనివారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో పీర్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ..... కులం, మతం అనే తేడాలేకుండా అన్ని వర్గాలు జరుపుకునే పండుగ మొహర్రమని, ఆసైదుల్లా కాళ్లగజ్జల గమ్మతి అంటు మన సంస్కృతిని గుర్తు తెచ్చే పండుగన్నారు. రాచరిక వ్యవస్థ పునరుద్ధరంగా భావించిన మహ్మద్ ప్రవక్తా మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ప్రజలను చైతన్య వంతం చేసి ప్రతిఘటించడానికి సిద్ధమయ్యాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టి నాయకులు షేక్ మస్తాన్, పరందాములు, మూజావారి షేక్, సోను, మైబెల్లి, చాంద్, రఫీ, సాజిత్, నాగుల్‌మీరా, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మెకు కార్మిక సంఘాల మద్దతు

ఆత్మకూర్ ఎస్ జూలై 29 మనం న్యూస్ః మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్మికుల నిరవదిక సమ్మె శనివారం 24వ రోజుకు చేరింది. సమ్మెకు సంఘీభావంగా సిఐటియు, ఎఫ్‌టియూ కార్మిక సంఘాలు సంఘీభావం తెలిపాయి. ఈ కార్యక్రమంలో వామపక్షనాయకులు రాంబాబు, శ్రీనివాస్, వెంకన్న, సైదులు, ప్రసాద్, పవన్, పీటర్, శ్రీను, ప్రవీణ్, లింగానాయక్, వెంకన్న, వీరయ్య,అంజయ్య, శేఖర్, సంతోష్, నాగమ్మ, బిక్షం, లచ్చయ్య, రంగయ్య, రాములు, బాబు, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించిన చైర్ పర్సన్

సూర్యాపేట టౌన్ జూలై 29 మనం న్యూస్ః పట్టణంలోని 14 వ వార్డుకు చెందిన ఎస్పీ కార్పోరేషన్ ఈడి అధికారిణి పిండిగ శిరీష భర్త శ్రీధర్ శనివారం మృతి చెందటంతో విషయం తెలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా శ్రీధర్ మృతికి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతలపాటి భరత్‌మహజన్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వాగులో గల్లంతైన రైతు మృతి

- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బోయినపల్లి, వొడితెల

చిగురుమామిడి, జులై 29 (మనం న్యూస్): చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో శుక్రవారం ఎల్లమ్మ వాగులో పడి గల్లంతైన రైతు ఎడెల్లి రాజయ్య మృతదేహం ఆదివారం లభ్యమైంది. ఆయన భౌతిక కాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌లు అక్కడకు వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి మృతునికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగులో రాజయ్య గల్లంతైన విషయం తెలుసుకొని హుటాహుటిన అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ఈ దుర్ఘటనలో రాజయ్య మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి. రామకృష్ణారావు, సిద్దిపేట జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, అక్కన్నపేట జడ్పిటిసి సభ్యులు భూక్యమంగ, అక్కన్నపేట ఎంపీపీ మాలోతు లక్ష్మి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బీలు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎడబోయిన తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, చిగురుమామిడి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, నవాబుపేట సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, ఎంపిటిసి సభ్యులు మంకు స్వప్న శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంచార ఆరోగ్య శిబిరం

కరీంనగర్, జులై 29 (మనం న్యూస్): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వీర బ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమంలో శనివారం సంచార ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి.కేశవరెడ్డి, సెక్రటరీ ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి, ట్రెజరర్ పి.శ్రీహరి రెడ్డి, డాక్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 48 మంది దీర్ఘకాలిక వ్యాధులున్న వృద్ధులకు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఆస్పత్రికి రాలేని వృద్ధుల కోసం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ యూనిట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిమోట్ ఏరియాల్లోని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వృద్ధులు, అనాధలకు సేవలందించేందుకు ఈ యూనిట్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలి

- అర్హులైన వారికి ఇళ్ల స్థలం ఇవ్వాలి
- జర్నలిస్టుల పోస్ట్ కార్డు ఉద్యమం

ఇల్లంతకుంట, జులై 28 (మనం న్యూస్):రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని వెంటనే అమలు చేయాలని టియుడబ్ల్యుజె ఐజెయు ఇల్లంతకుంట మండల అధ్యక్షులు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులు నేడు స్వరాష్ట్రంలో అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించే జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో సత్వరమే ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు హెల్త్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోజు రాజేందర్, ఏనుగుల మహేందర్, రాకం సుమన్, సాదుల నిరంజన్,పెద్దురి శ్రీనివాస్, వడ్డీక అనిల్, గుండ రవీందర్, వెగ్గళం రాధాకిషన్, కత్తి బాలయ్య, ఏనుగుల మహేందర్, తాడురి స్వామి, కందారం అంజనేయులు, జక్కుల శ్రీనివాస్, ర్యాగరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన సిపి

గోదావరిఖని, జులై 29 (మనం న్యూస్): రామగుండం కమిషనరేట్ పరిధిలో ముంపుకు గురైన ప్రాంతాలను పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి శనివారం పరిశీలించారు. గత కొద్ది రోజులుగా భారీగాకు రుస్తున్న వర్షాల కారణంగా జెన్ కో యాష్ పాండ్ నాళా నుండి వచ్చే నీటి వరద వలన ముంపుకు గురైన మోబిన్ నగర్, సుభాష్ నగర్‌లను అధికారులతో కలిసి సందర్శించి, జెన్‌కో ఎస్ఇ సూర్యనారాయణరెడ్డితో మాట్లాడారు. నివాస ప్రాంతంలోకి వరద నీరు రాకుండా చేపట్టా వలిసిన మరమ్మతుల పనులు త్వరతగతిన చేయాలని, భవిష్యత్తులో మరల లోతట్టు ప్రాంతాల వారికి ఇబ్బంది కలగకుండాతగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. మరమ్మత్తు పనులు పూర్తి అయిన తర్వాత సమాచారం అందిస్తే మళ్లీ పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి తులా శ్రీనివాసరావు, రామగుండం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఎన్టీపి సిఎస్ఐ జీవన్, జెన్ కో అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- గ్రామపంచాయితీ కార్మికుల వంటా వార్పు

జమ్మికుంట, జులై 29 (మనం న్యూస్): తమ సమస్యల పరిష్కారం కోసం గత 24 రోజులుగా సమ్మె నిర్వహిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసిస్తూ జమ్మికుంట మండలానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికులు శనివారం వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. స్థానిక గాంధీ చౌరస్తాలో వంటా వార్పు నిర్వహించి రోడ్డుపైనే భోజనాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు జెఏసి నాయకులు మాట్లాడుతూ న్యాయబద్ధమైన తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ పాలకుల్లో ఎలాంటి స్పందన రాకపోవడం దురదృష్టకరమన్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఒక్క ప్రజాప్రతినిధి, నాయకుడు గానీ తమ గోడును పట్టించుకునేందుకు కూడా రావడం లేదని నిరసన తెలిపారు. ఇప్పటికైన సిఎం కెసిఆర్ తమ బాధలను అర్థం చేసుకుని సమస్యల పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల సంఘం మండల కార్యదర్శి ఎండిగే రవీందర్‌రావు, ఆసాల సారయ్య, కే స్వామి, మహిపాల్ రెడ్డి, సంతోష్, పరుశరాములు, రమేష్ ప్రవీణ్, మధుకర్, రాము, సతీష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్ కలెక్టరేట్, జులై 29 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియా, విద్యార్థి సంఘాల ప్రతినిధులను రానివ్వద్దని విద్యాశాఖ ఆదేశాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ శనివారం ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారం చేతగాక విద్యార్థి సంఘాలు, మీడియాపై నిషేధం విధిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేసింది ఏమి లేదు కాబట్టే సమస్యలకు నిలయంగా ఉన్న వాటిని విద్యార్థి సంఘాల నాయకులు సందర్శించి పోరాటాలు చేసి, మీడియా కవరేజ్ చేస్తే ఎక్కడ ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుందోనని కెసిఆర్ ప్రభుత్వం జంకుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించకుండా మౌలిక సదుపాయాలు కల్పించకుండా, బడ్జెట్ లో కనీస నిధులు కేటాయించకుండా, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా, ప్రస్తుత వర్షాలకు చెరువులను కుంటలను తలపిస్తున్న శిథిలావస్థకు చేరిన పాఠశాలలను పట్టించుకోని వాటిని అధునీకరించని బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసిన, ఎన్ని కేసులు పెట్టిన ఆగేది లేదని మణికంఠ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామరపు వెంకటేష్, మచ్చ రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు మామిడిపల్లి హేమంత్, నగర వర్కింగ్ అధ్యక్షుడు నునవత్ శ్రీనివాస్, నగర నాయకులు సందీప్ రెడ్డి, బానోత్ సంపత్,వినయ్ రెడ్డి, అడపా సాయి కృష్ణ, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

మనువాద ఫాసిస్టు విధానాలను అడ్డుకుందాం

- భారత్ బచావో జిల్లా ఇంచార్జి మనోహర్

మందమర్రి, జులై 29 (మనం న్యూస్) : దేశంలో, రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న పాలనకు వ్యతిరేకంగా మనువాద, కార్పొరేట్, ఫాసిస్టు విధానాలను అడ్డుకుందామని భారత్ బచావో మంచిర్యాల జిల్లా ఇంచార్జి, రాష్ట్ర కమిటీ సభ్యులు మనోహర్ పేర్కొన్నారు. భారత్ బచావో సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ శనివారం మందమర్రి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం శ్రీకృష్ణ గార్డెన్‌లో నిర్వహించనున్న భారత్ బచావో సదస్సును పట్టణ ప్రజలు, మేధావులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉందని, రాజ్యాంగ వ్యతిరేక శక్తులు అధికారాన్ని చేజిక్కించుకొని రాబోయే రోజులలో రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతి తీసుకువస్తామనే సంకేతాలు ఇస్తున్నారన్నారు. చరిత్రలో లోకాయతలు. చార్వాకులు. బుద్ధులు. బసవన్న .కబీర్. వేమన. పోతులూరి వీరబ్రహ్మం తదితరులు మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఎన్నికల్లో పోటీ చేసేవారు రాజ్యాంగంపై ప్రమాణం చేయాలని, మతం పేరు చెప్పి రెచ్చగొట్టే వారికి రాజ్యాంగంలో స్థానం లేదని ప్రజలందరూ ఏకధాటిపై వచ్చి భారత్ బచావో సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మనోహర్, ఇబ్రహీం, సలాం, కొండిల్ల శ్రీనివాస్, మోయ్య రాంబాబు, లక్ష్మణ్, కలిమ్, విరస్వామి, రాయబారపు కిరణ్ అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

సబ్బితం వాటర్‌ఫాల్స్ సందర్శన నిషేదం

- ఆహ్లాదం కోసం వచ్చి ప్రమాదాలు తెచ్చుకోవద్దు
- రామగుండం సీపీ రెమా రాజేశ్వరీ

పెద్దపల్లి, జూలై 29 (మనం ప్రతినిధి) మండలంలోని సబ్బితం వాటర్ ఫాల్స్ సందర్శన నిషేదించామని, యువత ఆహ్లాదం కోసం వచ్చి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవద్దని రామగుండం సీపీ రెమా రాజేశ్వరీ తెలిపారు. శనివారం సబ్బితం వాటర్ ఫాల్స్‌ని రామగుండం పోలీస్ కమీషనర్ సందర్శించి, ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి చనిపోయిన మానుపాటి వెంకటేష్ ప్రమాదంగల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంకటేష్ మృతదేహాన్ని బయటకు తీయడానికి సహకరించిన మాదాసు శ్రీనివాస్, ఆకుల గట్టయ్యలను సీపి వారిని సత్కరించి అభినందించాలని అధికారులను ఆదేశించారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఆప్రాంత స్థానికులతో మాట్లాడారు. వాటర్ ఫాల్స్ వద్ద నీటి ప్రవాహం ఎక్కువ ఉందని, ప్రజలను సందర్శనకు అనుమతి ఇవ్వడం లేదని ఆహ్లాదం కోసం వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని సీపీ సూచించారు. సీపి వెంట పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్, గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాస్‌రావు, సీఐలు అనిల్‌కుమార్, సతీస్, పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, బసంత్‌నగర్ ఎస్సై ఐ. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 29 (మనం న్యూస్): తుంపల్లి మొ రంవాగులో గల్లంతయిన కౌశిక్, మోహన్‌ల జాడ కోసం గాలింపు చర్య లు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి వాగు వద్ద, బాలేశ్వర ఆలయం వద్ద చేపట్టిన గాలింపు చర్యలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు వేగవంతం చేయాలన్నారు. గాలింపు చర్యల్లో భాగంగా పెద్దవాగు ద్వారా కాగజ్ నగర్ వరకు గాలింపు కొనసాగుతుందన్నారు. ఎక్కడికక్కడ వాగు పరివాహక ప్రాంతాల్లోని అధికారులు గాలింపు చర్య లు చేపట్టాలని ఆదేశించారు. గల్లంతయిన వారిని కనుక్కోవడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వర్షాలు కురిసిన ప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రాంతాల్లో సంచరించేటప్పుడు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మల్లికార్జున్ తహసిల్దార్ రామ్మోహన్ రావ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల కోసం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసిన హెడ్ కానిస్టేబుల్

గోదావరిఖని, జులై 29 (మనం న్యూస్): బస్సుల కోసం ఎదురు చూసే ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేందుకు వీలుగా తన సొంత ఖర్చుతో రామగుండం ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ లింగమూర్తి సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయించారు. రామగుండం ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ కుమార్ శనివారం వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతిరోజు తను విధులు నిర్వహించే బంగ్లా ఏరియా వద్ద గంటల తరబడి నిలుచుని ఇబ్బందులకు గురి అవుతున్న ప్రయాణికులను చూసి చలించిన లింగమూర్తి తన సొంత ఖర్చుతో సిమెంటు బల్లలను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ఇంతకు ముందు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఆయన ఇతరులకు ఆదర్శంగా నిలిచారని, భవిష్యత్‌లో కూడ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, ఆయనకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కాంగ్రెస్ ధర్నా

రామకృష్ణాపూర్, జులై 29 (మనం న్యూస్) : క్యాతనపల్లి రైల్వే గేట్ వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఎనిమిది సంవత్సరాలుగా పూర్తి చేయకపోవడాన్ని నిరసిస్తూ శనివారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎంపి వివేక్ రైల్వే ఓవర్ బ్రిడ్జి కొరకు 32 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 27 కోట్లతో ఓవర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్ నిర్మాణ పనులు మొదలుపెట్టి ఎనిమిదేళ్లు గడిచినా, ఇప్పటివరకు పూర్తి కాలేదన్నారు. ఈ కారణంగా రైల్వే గేటు వద్ద స్థానికులు, ప్రయాణికులు, వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందన్నారు. వెంటనే రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మేకల శ్రీనివాస్,మెట్ట సుధాకర్,కొట్టే రాజయ్య, రామకృష్ణ, అక్క లచ్చన్న, భూమేష్, మాంతు రవి పాల్గొన్నారు.

సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా హయాజ్

రాజన్న సిరిసిల్ల, జులై 29 (మనం న్యూస్): సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ హయాజ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కోరుట్ల మున్సిపల్ కమిష నర్ గా పనిచేస్తున్న ఆయనకు గ్రేడ్ -1 కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ సిరిసిల్లలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అర్విందర్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి

- నియోజకవర్గానికి రూ.115కోట్ల నిధులు
- మరిపెడ పీహెచ్ సీ 100 పడకలుగా అప్‌గ్రేడ్
- రూ.36 కోట్లు మంజూరు చేస్తూ జీవో ప్రకటించిన ప్రభుత్వం
- బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.37.20కోట్లు
- సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.10కోట్లు
- ఉల్లేపల్లి ఆకేరు వాగుపై వంతెనకు రూ.15కోట్లు
- కనెక్టింగ్ రోడ్ల నిర్మాణాలకు రూ.14కోట్లు
- సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావులకు ధన్యవాదాలు
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, జూలై 29, (మనం న్యూస్): డోర్నకల్ నియోజకర్గం అభివృద్ధి కోసం అహర్నిషలు పాటుపడుతూనే ఉంటనని.. ఇక్కడి ప్రజలందరూ తన కుటుంబసభ్యులని.. గ్రామాలు, తండాల అభివృద్ధి, ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం ఆయన నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు రూ.115కోట్ల నిధులు, వాటి తాలుకా పనుల వివరాలను మరిపెడ మండలంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి వెల్లడించారు. మరిపెడ పీహెచ్ సీ 100 పడకలుగా అప్ గ్రేడ్.. మూడు జిల్లాల సరిహద్దు, రెండు జాతీయ రహదారుల కూడలి అయిన మరిపెడ పట్టణంలోని పీహెచ్ సీని 100 పడకలకు అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. అంతే కాకుండా ఆస్పత్రి కోసం రూ.36కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ ఆస్పత్రి నిర్మాణంతో ఒక మరిపెడ ప్రాంతానికే కాకుండా చుట్టు పక్కల ఉన్న ఖమ్మం, సూర్యాపేట, వరంగల్ జిల్లాల వాసులకు మెరుగైన వైద్య సేవలు సత్వరంగా అందుతాయన్నారు. రోడ్డు ప్రమాదాల్లో సమయాభారం తగ్గించి వైద్య సేవలు అందించేందుకు, గర్భిణీలు, పసి పిల్లలకు దవాఖానా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గతంలో తను ప్రదిపాదించిన ఈ ఆస్పత్రి ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వం, మంత్రి హరీష్ రావు స్పందించి 100 పడకలకు అప్ గ్రేడ్ చేసిందన్నారు. పేదలకు సత్వర వైద్య సేవలు, మెరుగైన వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రోడ్లకు, వంతెనలకు రూ.37.20కోట్లు.. గ్రామాలకు, తండాల ప్రజలకు రవాణ సౌకర్యాలు మెరుగుపర్చేందుకు డోర్నకల్ నియోజకవర్గంలోని 25 లింక్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదన చేయగా ఎస్డీఎఫ్ నిధుల కింద రూ.37.20కోట్లు పనులు చేపట్టేందుకు మంజూరు చేసినట్లు తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దుబ్బతండా నుంచి రెసిడెన్షియల్ స్కూల్ వరకు రూ.1.20కోట్లు, డీబీఎం 60పై వంతెన నిర్మాణానికి రూ.1కోటి, దంతాలపల్లి నుంచి దుబ్బతండా రూ.60లక్షలు, బీరిషెట్టిగూడెం ఎస్ఆర్ఎస్పీ డీబీఎం 60పై వంతెన నిర్మాణానికి రూ.1కోటి, పెద్దముప్పారం వద్ద పాలేరు వాగుపై వంతెన నిర్మాణానికి రూ.8కోట్లు, మునియ తండా నుంచి మధుతండా వరకు రూ.80లక్షలు, నర్సింహులపేట లోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వరకు రూ.1.20కోట్లు, బంగ్లా నుంచి అబ్బాయిపాలానికి రూ.1.50కోట్లు, ఉల్లేపల్లి నుంచి బోడతండా వరకు రూ.2కోట్లు, బాల్యతండా నుంచి అజ్మీర తండా వరకు రూ.50లక్షలు, కాకులబోడు తండా నుంచి మేగ్యాతండా వరకు రూ.80లక్షలు, నేడర నుంచి పర్వతగిరి (నేరడ పరిధివరకు) రూ. 1కోటి, చంద్య తండా నుంచి బధ్య తండా వరకు రూ.80లక్షలు, జజ్జుర్ తండా నుంచి ఆర్ అండ్ బీ రోడ్ వరకు రూ.50లక్షలు, బేగావత్ తండా నుంచి ఆర్ అండ్ బీ రోడ్ వరకు రూ.80లక్షలు, బంజార తండా నుంచి మున్నేరు వాగు వరకు రూ.80లక్షలు, జగ్యా తండా నుంచి రూపియ తండా వరకు రూ. 1.20కోట్లు, అందనాల పాడు నుంచి చిలుక్కొయ్యల పాడు వరకూ రూ.2.50కోట్లు, లచ్చిరాం తండా నుంచి నింగ్యా తండా వయా కురవి తులస్య తండా మీదుగా రూ.1కోటి, బోడ తండా నుంచి ధన్ సింగ్ తండా వరకు రూ.50లక్షలు, బాసుతండ నుంచి దాసుతండా రూ. 50లక్షలు, అయ్యాగారిపల్లి నుంచి కందికొండ వయా లక్ష్మీనరసింహస్వామీ గుట్ట రూ. 3కోట్లు, జగ్యా తండా నుంచి ఆర్ అండ్ బీ రోడ్ అనంతారం రూ.1.5కోట్లు, రాంపురం నుంచి దాట్ల రూ.3కోట్లు, జగ్నాలగుట్ట వీరారం రూ.1.5కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే ఈ పనులకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. అదే విధంగా దంతాలపల్లి మండలంలోని వేములపల్లి గ్రామపంచాయతీ నుంచి దంతాలపల్లికి రూ.1.4కోట్లు, కురవి మండలంలోని లచ్చిరాం తండా నుంచి లింగ్యతండా రూ.1.05కోట్లు, మరిపెడ మండలంలో జాతీయ రహదారి 563 నుంచి బోడ తండా రూ.35లక్షలు మంజూరు కానున్నట్లు తెలిపారు. మొత్తంగా రహదారుల నిర్మాణానికి రూ.40కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆకేరుపై వంతెనకు రూ.15కోట్లుమరిపెడ మండలంలోని ఉల్లేపల్లి గ్రామం నుంచి మన్నేగూడెం గ్రామానికి ప్రతీ ఏటా ఏరుపొంగినప్పుడు రైతులు, ప్రజలుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారి ఇక్కట్లు తొలగించేందుకు ఆకేరు నదిపై వంతెన నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా ఆయా ప్రాంత గ్రామాలకు చిన్నగూడూర్, జయ్యారం, మన్నేగూడెం, తదితర గ్రామాలకు తండాలకు చేరుకునేందుకు దూరాభారం తగ్గనుందన్నారు. అక్కడి ప్రజల అభ్యర్థన మేరకు వారి ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వాన్ని ఒప్పించి వంతెన నిర్మాణానికి ఒప్పించినట్లు వెల్లడించారు. అంతర్గత సీసీ రోడ్లకు రూ.10కోట్లు..నియోజకవర్గంలోని గ్రామాల్లో అంతర్గతంగా సీసీ నిర్మాణం కోసం రూ.10కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అత్యంత అవసరమైన రోడ్లను నిర్మాణానికి ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. ప్రజలకు ప్రాథమిక అవసరమైన సీసీ రోడ్లను అతి తొందరలో ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా పలు కనెక్టింగ్ బీటీ రోడ్ల నిర్మాణాలకు రూ.14కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమాన్ని పంచుతూ, గ్రామాల్లో అభివృద్ధిని పెంచుతూ ముందుకు సాగుతోందన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, మరిపెడ మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, బీఆర్ఎస్ మరిపెడ ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, ఉన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

- ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకరాలు విమల

తొర్రూరు, జూలై 29(మనం న్యూస్):ప్రతి ఒక్కరూ సమాజా ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకురాలు ధరావత్ విమల కోరారు.పట్టణ కేంద్రంలోని దుబ్బ తండాకు చెందిన ధరావత్ భీమా నాయక్ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవసాపక అధ్యక్షురాలు ధారావత్ విమల శనివారం సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యం, నూతన దుస్తులను స్థానిక వార్డు కౌన్సిలర్ ధారావత్ సునీత జై సింగ్, ఎల్ఐసి డివో ధరావత్ శంకర్ లతో కలిసి అంద జేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన భీమా నాయక్ మృతి చెందడం బాధాకరమన్నారు. ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని,రెక్క ఆడితే డొక్కా ఆడని కుటుంబమని, గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుటుంబం గడవక చాలా ఇబ్బందులు పడుతున్నారని గమనించి ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం దుస్తులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఈ కుటుంబానికి ఉన్నత అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి ధరావత్ లోకేష్, ఝా న్సీ, శంకర్, ప్రవళిక, లక్ష్మి, దేవిక, దేవేందర్, కమలి, జ్యోతి, చిలకమ్మా,సాలమ్మ, కాంతమ్మ, లలిత, మంజుల, అ నసూర్య, గణేష్, విశాల్, దానమ్మ, పద్మ, జయ సుధ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి

మరిపెడ, జూలై 29, (మనం న్యూస్): బీఆర్ఎస్ తోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని మరిపెడ పట్టణ బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్ అన్నారు. శనివారం ఉగ్గంపల్లిలో డిఎస్ రెడ్యా నాయక్ నివాసంలో, బీచ్ రాజ్ పల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు నివాసంలో సయ్యద్ లతీఫ్, మరిపెడ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు మక్సుద్, హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లింలు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరిపెడ కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నుండి 100 పడకల ఆసుపత్రి అప్ గ్రేడ్ కావడంతో ఎమ్మెల్యే కృషితో సాధ్యమైందన్నారు. అనంతరం మరిపెడ నుండి హజ్ యాత్రకు వెళ్లి వచ్చిన అబ్దుల్ సత్తార్, అబ్దుల్ జబ్బార్,మెహమూద్ లు ఎమ్మెల్యే రెడ్యానాయక్ గారికి, నవీన్ రావు గారికి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న గారికి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆయుబ్ పాషా గారికి హజ్ నుండి తెచ్చిన ఖర్జూర, జంజం వాటర్ వారికి అందజేశారు. హజకు వెళ్లి వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజీ జహంగీర్ సాబ్, మజీద్ సదర్ రజబ్ అలీ సాబ్, మరిపెడ మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ మజీద్, బిఆర్ఎస్ మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ షాబుద్దీన్, అబ్దుల్ సత్తార్, సయ్యద్ అవేజ్, సాజిద్, ఇమామ్ హుస్సేన్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

తొర్రూర్, జూలై 29, (మనం న్యూస్): తొర్రూరు మండలం చెర్లాపాలెం గ్రామానికి చెందిన ధర్మారపు వాణిశ్రీ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రములోని ప్రతిష్టాత్మక మండీ ఐఐటీలో సీటు సాదించిన సందర్భంగా ఈ రోజు బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆమెకు శాలువా కప్పిసన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిమకు కొదవ లేదని, వారిని వెన్నుతట్టి ప్రోత్సాహం అందిస్తే ఆ మట్టిలో మాణిక్యాలు జాతి రత్నాలుగా ఎదుగుతారని తెలిపారు.నిరుపేద ధళిత కుటుంబానికి చెందిన ధర్మారపు వాణిశ్రీ కష్టపడీ చదువుకొని హిమాచల్ ప్రదేశ్ లో ఐఐటీ సీటు సాదించడం చాలా అభినందనీయం అని, ఆమెకు అన్ని విధాలా ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు ఆదర్శనీయం అని,ప్రతీ తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాగే ప్రోత్సాహం అందిస్తే మన దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తులు తయారు అవుతారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మంచి ప్రతిభ కనబరిచిన నిరుపేద విద్యార్థులకు పూర్తి స్థాయిలో అన్ని రకాల ప్రోత్సాహం అందించి ఆదుకోవాలని కోరారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఆ ఇష్టపడీ చదివితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,పప్పుశెట్టి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహణ తీరు సరిగా ఉండాలి

మహబూబాబాద్, జూలై 29, (మనం ప్రతినిధి): స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహణ తీరు పరిశీలనకు జాతీయ స్వచ్ఛ భారత్ మిషన్ బృందాలు తనిఖీ చేపడుతున్నందున బృందాల మెప్పు పొందేలా నిర్వహణ తీరు ప్రత్యక్షంగా కనిపించేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం రాత్రి ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ పనితీరును పరిశీలించేందుకు జాతీయ బృందాలు పర్యటిస్తున్న గ్రామం మున్సిపాలిటీ స్థాయిలలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పంచాయతీ చేపడుతున్న కార్యక్రమాల ప్రొఫైల్ తయారు చేయాలని నిర్వహణ తీరుపై ప్రతిరోజు రిజిస్టర్ మైంటైన్ చేయాలి అన్నారు వీడియోలు ఫోటోలు తీయించాలన్నారు. ప్రతిరోజు తడి పొడి చెత్త సేకరణలో భాగంగా ప్రజలకు అందజేసిన ఆకుపచ్చ నీలం రంగు డస్ట్ బిన్స్ అందులో చెత్త వేస్తున్నట్టుగా నిర్వహణ తీరు ప్రత్యక్షంగా కనిపించాలన్నారు. ట్రాక్టర్లకు మైకులు అమర్చి గ్రామాలలో ప్రచారం చేయడం దగ్గర నుండి ప్రతిరోజు లభించే తడి చెత్త పొడి చెత్త లెక్కింపు చేయాలని సెగ్రిగేషన్ చేసిన అనంతరం పొడి పై వచ్చే ఆదాయం తడి చెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేసి విక్రయించక వచ్చే ఆదాయం రిసిప్టతో సహా భద్రపరచాలన్నారు.అదేవిధంగా గ్రామాలలో సిసి రోడ్లు మెటల్ రోడ్లు కచ్చా రోడ్లు బిటి రోడ్లు లెక్కింపు ఉండాలని వాటి వైశాల్యం కూడా నమోదు చేయాలన్నారు.సోక్ పిట్ నిర్మాణాలపై మాట్లాడుతూ గ్రామాలలో కమ్యూనిటీ సోక్ పిట్‌లు వర్షపు నీరు ఇంకుడు గుంతలు బాత్రూంలకు నిర్మించిన గ్రేవ్ అండ్ బ్లాక్ వాటర్ సోక్ పిట్స్ నిర్మించుకోవడమే కాక వాటి వినియోగం ఆవశ్యకతను ప్రజల చేత వివరించి చెప్పేందుకు ముందుగా అవగాహన పరచాలన్నారు.త్రాగునీటి సరఫరా లో మిషన్ భగీరథ వలన స్వచ్ఛమైన త్రాగునీరు అందుతున్నట్లు బృందం గ్రహించేలా ప్రతి ఇంటి నల్లకు ట్యాప్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో భూగర్భ జల తీరు పెరిగిందని చెప్పేందుకు గల ఆధారాలను చూపగలగాలన్నారు గతంలో గ్రామాలలో నర్సరీలు ఉండేవి కావని పల్లె ప్రకృతి వనాలు లేవని వైకుంఠధామాలు లో కల్పిస్తున్న సౌకర్యాలు వాటిని వినియోగించుకుంటున్న తీరు ప్రజల చేత చెప్పించగలగాలన్నారు. పాఠశాలలకు అనుసంధానించిన అంగన్వాడి కేంద్రాలకు కూడా పాఠశాల టాయిలెట్లలో ఒక టాయిలెట్ ను అంగన్వాడి కేంద్రాన్ని కేటాయించినట్లుగా సూచిక ఏర్పాటు చేయాలన్నారు పిల్లలు ఆ ప్రదేశానికి వెళ్లే విధంగా సూచికను కూడా ఏర్పాటు చేయాలన్నారు.గ్రామస్థాయిలో స్వచ్ఛత సర్వేక్షణపై ప్రజల అవగాహన కొరకు చేపడుతున్న ప్రచార కార్యక్రమాల నిర్వహణ తీరు వివరించినందుకు ర్యాలీలు చేపట్టాలని ఇంటింటికి పాంప్లెట్స్ పంచాలని వీటిని ఫోటోలు తీసి ఆల్బమ్ చేసి డాక్యుమెంటరీగా తయారు చేయాలన్నారు.గతంలో ప్రజల అవసరాలు నిర్వహణ తీరు ప్రస్తుత ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు నిర్వహణ తీరు అర్థమయ్యేలా బృంద సభ్యులకు వివరించగలగాలన్నారు.ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాల వద్ద బయో వ్యర్థాలను భద్రపరచడంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హరితహారం లో చేపడుతున్న ప్లాంటేషన్ పచ్చదనం పరిశుభ్రత కొరకు అధికారులు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో చేపట్టిన కృషి వివరించి చెప్పగలగాలన్నారు.గ్రామాలలో వైకుంఠధామం పల్లె ప్రకృతి వనం పాఠశాల సెక్రికేషన్ షెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పశు వైద్య కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయం అంగన్వాడి కేంద్రం కాలనీల పేర్లతో సహా వెళ్లే సూచికలను తెలియజేస్తూ బోరడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. డ్రైన్స్ విషయంలో మాట్లాడుతూ మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేస్తున్నట్లు ప్రజల చేత చెప్పించాలని వాటర్ ట్యాంక్స్ వద్ద ప్రతి ఒక్కరి ఇళ్లల్లో నీటి నిల్వ ప్రదేశాలలో పరిశుభ్రతకు బ్లీచింగ్ పంపిణీ చేస్తూ పరిశుభ్రం చేయించాలన్నారు.మండల స్థాయి అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి పంచాయతీ సెక్రటరీలకు గ్రామస్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమం చేపట్టాలన్నారు.గ్రామ అభివృద్ధిని వివరిస్తూ మన ఊరు మనబడి క్రింద పాఠశాలకు మంజూరైన నిధులు చేపట్టిన అభివృద్ధి పనులు వివరించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా పరిషత్ సీఈవో రమాదేవి డిఆర్డిఓ సన్యాసయ్య పంచాయతీ అధికారి నర్మద మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని హైమావతి, ఎంపీడీవోలు ధన్సింగ్ చలపతిరావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గార్లలో ఘనంగా జీవన్‌లాల్ జన్మదిన వేడుకలు

గార్ల, జూలై 30, (మనం న్యూస్): జీవన్ లాల్ సైన్యం అధ్యక్షులు బోడ మంగీలాల్ ఆధ్వర్యంలో గార్లలో జీవన్ లాల్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్‌లో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలోని రోగులకు వారు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, గార్ల మండల మైనారి టీ నాయకులు ఎం.డి.మోయిన్,బిఆర్ఎస్ నాయకులు రెడ్డిమ ల్ల ఉమేష్, జీవన్ లాల్ సైన్యం సభ్యులు చీకూర్తి రవీందర్, ప్రవీణ్, దేవేందర్ గార్ల ప్రభుత్వ వైద్యులు డాక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నాగారం, జూలై 29, (మనం న్యూస్): మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన కొమిరే అల్లయ్య, కళ్లెట్లపల్లి సోమక్క, డి. కొత్తపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ యానాల నర్సింహారెడ్డి తండ్రి రవీంద్రారెడ్డి ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శనివారం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఆల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ. 25వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈకకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, వడ్డే పరుశరాములు, ఈదుల కిరణ్‌కుమార్, నాతి మహేష్, జంపాల రాజు, చిల్లర చంద్రమౌళి, గట్టు వెంకటనారాయణ, తీగుల్ల శ్రీనివాస్, చిలుకూరి చిరంజీవి, తీగుళ్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటది

జాజిరెడ్డిగూడెం, జూలై 29, (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన చిల్లంచర్ల మేఘమాల, కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన వేముల భద్రమ్మలు ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం భద్రమ్మ కుటుంబానికి రూ. 25వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయా కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని అంబయ్యగౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, దేవాలయ ఛైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, కేవి, నరేష్ పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

జాజిరెడ్డిగూడెం, జూలై 29, (మనం న్యూస్): చెరువులో పడిబ్యక్తి మృతి చెందిన సంఘటన జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పగిడిమర్రి రాజు(45) అర్వపల్లిలోని వైన్స్‌షాప్‌లో పని చేస్తు ఉంటారని బహిర్భూమికి అని రామన్నగూడెం శివారులోకి వెళ్లగా కాలుజారి చేరువులో పడటంతో మృతి చెందారు. అక్కడి రైతులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముంపు బాధితులకు ప్రభుత్వం అండ

- నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, జూలై 29, (మనం బ్యూరో): మున్నేరు వరద ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం నగరంలోని మున్నేరు ముంపు ప్రాంతాలైన వేంకటేశ్వరనగర్, పద్మావతినగర్, బొక్కల గడ్డ, మోతీనగర్‌లోని వరద బాధితులకు పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో సమకూర్చిన నిత్యావసర సరుకులు, స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు అధ్వర్యంలో సమకూర్చిన 6 రకాల కూరగాయలను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. పువ్వాడ ఫౌండేషన్, మమత ఆసుపత్రి సంయుక్త అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును మంత్రి ప్రారంభించి, ఉచిత మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా మున్నేరు ఉధృతిని చూశామని, అయిన ఎక్కడ ఎలాంటి ప్రమాదం లేకుండా ప్రజలందరినీ కాపాడుకున్నామని అన్నారు. ఇంట్లో నష్ట పోయిన వస్తువుల నష్టాన్ని భర్తీ చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. మున్నేరుకు రూ.147 కోట్లతో ఆర్సిసి వాల్ నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్దం చేశామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళామని, త్వరలోనే వాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవి చంద్ర, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లేశ్వరి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

బూర్గంపహాడ్, జూలై 29, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగారం గ్రామంలో గల కిన్నెరసాని నది బ్రిడ్జి నుంచి గోదావరిలో కొట్టుకుపోయిన చెక్ డ్యామ్ ను సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు రెండు సంవత్సరాల క్రితం రూ.16 కోట్లతో నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ గోదావరి వరదల్లో కొట్టుకుపోవడానికి నాసిరకంగా నిర్మాణం చేయడమే కారణమన్నారు. చెక్ డ్యామ్ నిర్మాణం చేస్తున క్రమంలో ఇక్కడి ప్రజలు చాలాసార్లు అధికారుల వద్దకు వెళ్లి నాసిరకంగా నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ కారణంగా గోదావరి నదిలో చెక్ డ్యామ్ కొట్టుకుపోయి ప్రజాధనం వృధా అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక వాగులపై నిర్మించిన చెక్ డ్యామ్ లు వరదల్లో కొట్టుకుపోయాయన్నారు. 15 సంవత్సరాల కిందట నిర్మాణం చేసిన చెక్ డ్యామ్ లను ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసిన క్రమంలో చూశానని, ఇంకా అవి అలాగే పటిష్టంగా, గట్టిగానే ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ పాలనల్లో వేలాది కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన చెక్ డ్యాముల వరదల్లో కొట్టుకుపోవడం వల్ల ఆ నిధులు నీళ్లలో పోసినట్టుగా అయిందన్నారు. బిఆర్ఎస్ నాయకుల కోసమో.., కార్యకర్తల లబ్ధి కోసమో ఈ చెక్ డ్యామ్ లను డిజైన్ చేసి ప్రభుత్వం అప్పగిస్తే నాసిరకంగా కట్టడం వల్ల రాష్ట్రంలో వందలాది చెక్ డ్యాములు నిర్మాణానికైన ప్రజల సంపద వేల కోట్ల రూపాయలు ఇలా నీళ్లలో పోసినట్టుగా అయ్యిందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని సమయాత్తం చేయకపోవడం వల్ల, వాళ్లను పాలన పరంగా వరద సహాయక చర్యల్లో పాల్గొనే విధంగా అప్రమత్తం చేయకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వరదల వల్ల ప్రాణనష్టం జరిగిన సంఘటనలు వెలుగు చూశాయని, ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ యం త్రాంగాన్ని వాళ్ళ పని, వాళ్ళని చేసుకోనివ్వకుండా బిఆర్ఎస్ పార్టీకి పనికొచ్చేటువంటి యంత్రాంగంగా మార్చడం వల్ల ఇలాంటి విపత్కర పరిస్థితి వచ్చినప్పుడు అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందుతోందన్నారు. ఇప్పటికైనా మిగతా కార్యకలాపాలు బంద్ చేసి పాలన యంత్రాంగంపై సమీక్ష చేయాలని, వరద ప్రాంతాల్లో ముంపునకు గురవుతున్న ప్రజలకు కావలసిన సహాయక చర్యలు అందించడమే కాకుండా నివారణ కావలసిన ప్లానింగ్, ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలకు అధికారులను వెంటనే పంపించి నష్టం అంచనా వేయించి నష్టపోయిన ప్రజలకు తగు నష్టపరిహారం అందించాలని కోరారు.

ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీ మాలోత్ కవిత

- పలు వార్డులలో మొక్కల పంపిణీ

ఇల్లందు, జూలై 29, (మనం న్యూస్): ఇల్లందులో శనివారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత పర్యటించారు. మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మత్తడి పోస్తున్న ఇల్లందులపాడు చెరువు వద్ద గంగా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఇదే తరుణంలో స్టేషన్ బస్తిలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా శనివారం ఇల్లందు మున్సిపాలిటీ 20వ వార్డులో వార్డు ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ కవిత, 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి మాట్లాడుతూ ఇల్లందు శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ సూచన మేరకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి.వి సహకారంతో ఇల్లందు మున్సిపాలిటీ 20వ వార్డులో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావుజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, స్థానిక కౌన్సిలర్ కటకం పద్మావతి. వీర్ల శీను, హరిప్రసాద్, తహర్ ఫాష, నవాజ్ ప్రకాష్, సుమన్ పద్మ, వీర్ల లక్ష్మి, చిర్రా లక్ష్మి, ప్రశాంత్, సురేష్, వరలక్ష్మి, బిఆర్ఎస్, పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

ఖమ్మం నుంచి ఆంధ్రాకు నీళ్లు తరలించేందుకు కుట్ర

- తెలంగాణకు సీఎం కేసీఆర్ ద్రోహం
- రోళ్లపాడు ప్రాజెక్టుపై వివక్ష తగదు
- 9 ఏండ్లుగా ఆదివాసీ జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడని ఎంఎల్ఏ
- రోళ్లపాడు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు అందించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీల నేతల డిమాండ్

ఇల్లందు, జూలై 29, (మనం న్యూస్): గోదావరి నీళ్లకోసం ఏర్పాటు చేయబడిన సీతారాం ప్రాజెక్ట్ నీళ్లను జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లా నుంచి ఆంధ్రా ప్రాంతానికి తరలించే కుట్రలు మాని జిల్లాలో ఏజెన్సీ మండలాలకు అందించాలని సిపిఐ ఎంఎల్ఎండి. రాష్ట్ర నాయకులు గౌని ఐలయ్య కోరారు. ఇల్లందు గోవింద్ సెంటర్ ఏరియాలోని పెన్షనర్ భవన్‌లో శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు యదనపల్లి సత్యం అధ్యక్షతన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐలయ్య మాట్లాడుతూ 16-2- 2016న రోల్లపాడు ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఇల్లందు నియోజకవర్గంలో అన్ని మండలాలకు సాగునీరు అందించాలని కోరారు. ఖమ్మం జిల్లా ద్వారా ఆంధ్ర ప్రాంతానికి దోచిపెడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వివిధ రాజకీయ పార్టీల నేతలకు విజ్ఞప్తి చేశారు.

ఆదివాసి మండలాలకు ప్రజలకు అన్యాయం జరుగు తుంటే జిల్లాలోని ఆదివాసి గిరిజన ఎమ్మెల్యేలు మౌనంగా ఉంటూ సీమాంధ్ర దోపిడీకి జై కొట్టడం సిగ్గుచేటని ఆయన నిందించారు. సీతా రాం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా జిల్లాలో 6,74,387 ఎకరాలు సాగు అవు తుందని నాడు సీఎం చెప్పారని వివరించారు. భద్రాద్రి జిల్లాకు కీలక రిజర్వాయర్ గా రోల్లపాడు ప్రాజెక్టు ఉందని, నాడు ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానానికి భిన్నంగా 9 ఏళ్లలో రోళ్లపాడు ప్రాజెక్టు పనులు ఇంచు మందము చేయకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ మండలాలను ఇల్లందు నియోజకవర్గ మండలాలను విస్మరించారని విమర్శించారు. తలాపున ఉన్న గోదావరి నీళ్లను ఏజెన్సీ మండలాలకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు తద్వారా ఆంధ్ర రాష్ట్రానికి పంపించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా ఆదివాసీ ప్రజల యడల వ్యతిరేకత మోసం, కుట్ర ఆంధ్ర వలస పాలకులకు ఏజెంట్ గిరి చేస్తున్న విధానానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ మండలాలకు, ఇల్లందు నియోజకవర్గంలో అన్ని మండలాలకు గోదావరి నీళ్లను అందిం చేందుకు ఉద్దేశించబడిన రోల్లపాడు ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలని అన్ని మండలాలకు నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. నీళ్లదోపిడికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు నబి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు దేవరకొండశంకర్, ప్రజాపంథా జిల్లా నాయకులు ఆర్ఎస్సి బోస్, తెలుగుదేశం పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ ముద్రగడ వంశీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికృష్ణ,న్యూ డెమోక్రసీ నాయకులు జె.సీతారామయ్య, రైతు సంఘాలనాయకులు బంధం నాగయ్య, ఉక్లా, మోకాళ్ళ రమేష్, మహబూబ్‌లు ప్రసంగిస్తూ ఇల్లందు నియోజకవర్గంలో సీతారాం ప్రాజెక్టు తెచ్చేందుకు, బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఇల్లందును జిల్లాగా ఏర్పాటు చేసేందుకు కాంగ్రెసు నుండి అధికార టిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించిన ఎం.ఎల్.ఎ నష్టం జరుగుతుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. జిల్లాలో ఆదివాసీ, గిరిజన ఎమ్మెల్యే జిల్లా కు జరు గుతున్న నష్టాన్ని నోరు విప్పి ప్రజలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాసుద్దీన్, పిఓ డబ్ల్యు రాష్ట్రనాయకురాలు భయ్య శార,పివైఎల్ నాయకులు ఉమా, ఐఎఫ్ టియు నాయకులు కొండపల్లి శీను,ఎల్.రవి,నర్సింగ్, గణేష్,పీకే వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

1న అఖిలపక్ష సమావేశం

సీతారాం ప్రాజెక్టు నీళ్లను జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇల్లందు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అందించాలని కోరుతూ ఉద్యమించేందుకు సన్నాహకంగా ఆగస్టు 1న అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలను ఉద్యమాన్ని రూపకల్పన చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అధికారుల తీరుపై బాధితుల ఆగ్రహం

- మధ్యాహ్నం 3 గంటలకు వరకు చేరుకోని భోజనాలు
- చంటి పిల్లలతో ఇబ్బంది పడ్డ తల్లులు
- ప్రధాన రహదారిపై ధర్నా
- చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి

భద్రాచలం, జూలై 29, (మనం న్యూస్): వారు ప్రకృతి కోపానికి నిరాశ్రయులైన వరద బాధితులు. రోజు కాయ, కష్టం చేసుకుని రెండు పూటలా కడుపునిండా భోజనం చేసే కుటుం బాలు. ప్రకృతి వరదల రూపంలో వాళ్ల ఇళ్ళను వరదలతో ఉంచేత్తితే. ఆదుకోవాల్సిన ప్రభుత్వం ,అధికారులు పునరావస కేంద్రాలకు తరలించి వారి యోగక్షేమాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని భద్రాచలం వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది జూలై లోనే గోదావరికి వరదలు సంభవించాయి. భద్రాచలం పట్టణం లోని అశోక్ నగర్ కొత్త కాలనీ, అయ్యప్ప కాలనీ, చప్పదిగు, సుభాష్ నగర్ కాలనీ వాసులను ఐదు కేంద్రాలలో పునరావాసం కల్పించారు. వీరికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం ప్రభుత్వం, అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లు మాటే గాని సమయానికి వరద బాధితులకి భోజనం అందటం లేదు. శనివారం నాడు పునరాస కేంద్రాలకు మధ్యా హ్నం మూడు గంటలైన భోజనం రాకపోవడంతో చిన్నపిల్లలు, బాలింతలు, వృద్ధులు ఆకలికి తట్టుకోలేక అధికారుల తీరుకు నిరసనగా ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. బాధి తులకు అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మంత్రి పర్యటన ఉందని, మంత్రి చుట్టూ తిరుగుతూ బాధితులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద బాధితులకు ఏర్పాటు చేసే భోజనాలు కూడా నాణ్యతగా లేవని అన్నం మెత్తబడటం, రసాలు, కూరలో కూడా ఉడికి ఉడకని కూరగాయ ముక్కలు తినటానికి ఇబ్బందిగా ఉంటుందని తమ ఆవేదనలు వెలిబుచ్చారు. అధికారులు ఇలాంటి భోజనం చేస్తారా అని బాధితులు ప్రశ్నించారు. వరద బాధితులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈవీఎం ఓటుహక్కు వినియోగంపై మొబైల్ వాహనాల ద్వారా అవగాహన

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 29, (మనం ప్రతినిధి): ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటుహక్కు వినియోగంపై ఓటరుకు అవగాహన కల్పించేందుకు మొబైల్ వాహనాలు ఏర్పాటు ద్వారా నమూనా ఓటింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం ఆర్డీఓ కార్యాలయంలో ఈవిఎం గోదామును తనిఖీ చేశారు. అనంతరం ఓటుహక్కు వినియోగంపై అవగాహనకు ఏర్పాటు చేసిన మొబైల్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఐదు మొబైల్ వాహనాల ద్వారా నమూనా ఓటింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి ఓటరు ఈ వి ఎం ద్వారా ఓటుహక్కు వినియోగంపై అవగాహన పొందాలని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ఈవిఎంలు (ఫస్ట్ లెవెల్ చెకింగ్) ప్రాథమిక తనిఖీ పూర్తి చేసినట్లు చెప్పారు. 24 ఈవిఎం యూనిట్స్ ద్వారా అన్ని మండలాలకు పంపుతున్నట్లు చెప్పారు. ఓటు హక్కు వినియోగం తదు పరి వివి ప్యాట్ స్లిప్పులు భద్రపరచాలని చెప్పారు. నియోజకవర్గ రిట ర్నింగ్ అధికారుల కార్యాలయాలతో పాటు, జిల్లాలోని అన్ని మండ లాలల్లో ఐదు మొబైల్ వాహనాలు ద్వారా ప్రచారం నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఆయా మండలాల్లో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో మొబైల్ వాహన సంచారపు షెడ్యూల్ ప్రకటిస్తామని వివరించారు. ఐడిఓసి ఇతర కార్యాలయాల్లో సైతం ఓటర్లకు అవగాహన నిమిత్తం ఈవీఎం యూనిట్స్ ప్రదర్శిస్తున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. ఎంతకు ముందు గోదాం సీల్, సి సి కెమెరాలు పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ రాంబాబు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుసూదన్ రాజు, తహసీల్దారులు శర్మ, నాగరాజు, కృష్ణ ప్రసాద్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సురేష్, బిజెపి నుండి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఎం నుండి బాలాజీ, బిఎస్పీ నుండి ఎర్రా కామేష్, బిఆర్ఎస్ నుండి అన్వర్, ఐఎన్సీ నుండి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిన్నెరసాని వాగు దాటుతూ వ్యక్తి గల్లంతు

ఆళ్లపల్లి, జూలై 29, (మనం న్యూస్): ప్రమాదవశాత్తు కిన్నెరసాని వాగు దాటుతూ వ్యక్తి నీట మునిగి గల్లంతైన సంఘటన శనివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంజజ మండల కేంద్రం లోని రాయపాడు పంచాయతీ ముత్తాపురం గ్రామానికి చెందిన చాట్ల బుచ్చయ్య (50) అనే వ్యక్తి కిన్నెరసాని వాగు దాటే క్రమంలో ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతయ్యాడనీ తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రతీష్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. వ్యక్తి గల్లంతయిన సమాచారం తెలుసుకున్న ఆర్డీవో శిరీష, ఇల్లందు డి.ఎస్.పి రమణామూర్తి, టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, మండల కేంద్రానికి చేరుకొని సంఘటన స్థలంలో గాలింపు చర్యలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసి వాగులు ఒప్పంగి ప్రవహిస్తున్నాయని సరదా కోసం కానీ అత్యవసర పరిస్థితిలో గానీ చేపల వేటకు గాని వాగులు దాటే సాహసం ఎవరు చేయరాదని వారు సూచించారు. వ్యక్తి గల్లంతయినా కిన్నెరసాని వాగు పరిసరాలలో తహసీల్దార్ సాదియా సుల్తాన్, ఎంపీడీవో రామారావు, ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, సర్పంచ్ ఉకే ఈశ్వరి, మండల పరిధిలోని కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, చేరుకొని గాలింపు చర్యలను పర్యవేక్షించారు. చాట్ల. బుచ్చయ్య వాగులో గల్లంతవ్వడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మంత్రి పువ్వాడ ఏరియల్ సర్వే

చర్ల, జూలై 29(మనం న్యూస్) ః మంత్రి పువ్వాడ ఏరియల్ సర్వే నిర్వహించారు. చర్లలోని పునరావాస కేంద్రానికి వెళ్లి బాధితులను కలిసి వారితో మాట్లాడారు. ఎగువన ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో గోదావరి చుట్టుపక్కల పోటెత్తిన వరదల కారణంగా పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. తద్వారా గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరదల పోటెత్తిన నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. భద్రాచలం నుండి చర్ల వరకున్న గోదావరి పరివాహక ప్రాంతంలో ఈ సర్వే కొనసాగింది. చర్ల గ్రామంలో దిగి అక్కడ గోదావరి ప్రవాహాన్ని పరిశీలించి లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. అనంతరం ఎ్క పల్లి లో గల పునరావాస కేంద్రంలో బాధితులను కలిసి వారితో మాట్లాడి, అక్కడ అందుతున్న సౌకర్యాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేలో భాగంగా గోదావరి పరివాహక ప్రాంతాలో జరుగుతున్న సహాయక కార్యక్రమాలను మంత్రి పువ్వాడ నేరుగా పర్యవేక్షించారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రమాదం లేదని, క్రమంగా తగ్గుముఖం పడుతున్నదని ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాజిరెడ్డి సుడిగాలి పర్యటన

నిజామాబాద్ రూరల్, జులై 29 (మనం న్యూస్): నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు, ఆర్థికంగా దెబ్బతిన్న వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్లు పిఆర్ రోడ్లు సంబంధించిన అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కొలిప్యాక్ గ్రామంలో కొత్త బ్రిడ్జి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్బీ అధికారులకు సూచించారు. దెబ్బతిన్న తూములను, కల్వర్టులను, చెరువు అలుగులను మరమ్మతులుకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో చెరువు కింద కొట్టుకుపోయిన పొలాల రైతులతో మాట్లాడి భరోసా ఇచ్చారు. రాముడు ప్రాజెక్టును సందర్శించి గంగమ్మ తల్లికి, కట్ట, మైసమ్మ తల్లికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గం ప్రాంతాల్లో గత వారం రోజుల నుండి ఎడతెరిపిలేకుండా

కురిసిన భారీ వర్షాల కారణంగా జక్రన్ పల్లి మండలంలోని పడ్కల్, జక్రన్ పల్లి,తొర్లికొండ, కొలిప్యాక్, మరియు డిచ్ పల్లి మండలంలో మెంట్రజ్ పల్లి, కొరట్ పల్లి, సద్దులం, గ్రామాల్లో ధర్పల్లి మండలంలో రామడుగు ప్రాజెక్ట్ గ్రామాల్లో దెబ్బతిన్న అలుగులు, తూములు,చెరువు కట్టలు, బ్రిడ్జిలు, ఆర్ అండ్ బి రహదారులు, పిఆర్ రోడ్స్ లను పరిశీలించారు. జక్రన్ పల్లి, డిచ్ పల్లి,ధర్పల్లి మండల లంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన స్థానిక ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ లు, సొసైటీ డైరెక్టర్లు, స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

బాధితులకు టార్పాలిన్లు, నిత్యావసరాలను అందించిన రాకేష్ రెడ్డి

ఆర్మూర్, జులై 29 (మనం న్యూస్) : ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లు దెబ్బతిన్న బాధితులకు బిజెపి నాయకులుపైడి రాకేష్‌రెడ్డి శనివారం టార్పాలిన్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లు ,రోడ్లను పరిశీలించిన ఆయన పిప్రి, ఆమ్రద్ తండాలోని బాధితులకు ఇంటిని కప్పుకునేందుకు ప్లాస్టిక్ టార్పలిన్ కవర్‌లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం వర్షాలతో రోడ్లు, వంతెనలు పూర్తిగా కూలిపోయినాయని, ప్రభుత్వం గతంలో ఇస్తామన్న నష్ట పరిహారం కేవలం కాగితాలకు మాత్రమే పరిమితం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు నుతుల శ్రీనివాస్, ఆర్మూర్ మండల అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, మాక్లూర్ మండల అధ్యక్షుడు సురేష్, నందిపేట్ మండల అధ్యక్షుడు సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ కాపీలను అందించిన ఎమ్మెల్యే బిగాల

నిజామాబాద్, జులై 29 (మనం న్యూస్) : ఎస్సీ కమ్యూనిటీ హాల్, అంగన్ వాడి సెంటర్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే సిడిపి నిధులు మంజూరు చేసిన నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా శనివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య కాలనీలోని ఎస్సిసంఘం కమ్యూనిటీ హాల్ కోసం 7.20 లక్షలు, అంగన్ వాడి కేంద్ర నిర్మాణంకోసం 7.20 లక్షల విలువ చేసే ప్రొసీడింగ్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దండు శేఖర్, పవార్ పండరీ, బబ్లూ, సంజీవ్, భీమ్ రావు, శంకర్ తది తరులు పాల్గొన్నారు.

ఆర్టీవో ఎక్స్‌టెన్షన్ కౌంటర్‌ను ప్రారంభించిన మంత్రి

వేల్పూర్, జులై 29 (మనం న్యూస్) : స్థానిక మార్కెట్ కమిటి ప్రాంగణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్లాట్ బుకింగ్, లెర్నింగ్ లైసెన్స్ అందజేసే ఆర్టీవో ఎక్సటెన్షన్ కౌంటర్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్లు,స్లాట్ బుకింగ్ సిస్టమ్,లైసెన్స్ జారీ చేసే ప్రక్రియను పరిశీలించారు.

కుల సంఘాలకు ప్రొసీడింగ్‌లు అందించిన మంత్రి వేముల

భీంగల్, జులై 29 (మనం న్యూస్) : బాల్కొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల కుల సంఘాల అభివృద్ధికి నిధుల విడుదలకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శనివారం అందించారు. వేల్పూర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భీంగల్ మండలానికి చెందిన 21 కుల సంఘాలకు 87 లక్షలు, మెండోరాకు చెందిన ఐదు సంఘాలకు 24.50 లక్షల రూపాయల ప్రొసీడింగ్‌లను అందించారు.

రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలి

- డిసిసి అధ్యక్షులు మోహన్ రెడ్డి

భీంగల్, జులై 29 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోదిరే స్వామితో కలిసి భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను, కూలిపోయిన భీంగల్- అక్లుర్ చెక్ డ్యామును పరిశీలించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ కమిషన్లకు కక్కుర్తిపడి మంత్రి ప్రశాంత్ రెడ్డి అవసరం లేని దగ్గర కూడా చెక్ డ్యామ్‌లు నిర్మించారని, ఈ కారణంగానే అవి కూలిపోయాయని ఆరోపించారు. సుంకేటలో రెండు వాగులు కలిసే దగ్గర, భీంగల్- అక్లుర్ మధ్య కార్నర్‌లో చెక్ డాం నిర్మించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు ఈ చెక్ డ్యాంల కారణంగా రైతులు పంట పొలాలను పూర్తిగా నష్టపోయారని, 2021లో నిర్మించిన భీంగల్ ఆక్లూర్ చెక్ డాం ద్వారా వరుసగా రైతులు మూడు సంవత్సరాలు నష్టానికి గురయ్యారని తెలిపారు. వరదల వల్ల రైతులు 100 నుండి 150 ఎకరాలు నష్టపోయి విలపిస్తుంటే మంత్రి ప్రశాంత్ రెడ్డి ఒక అధికారిని పర్యవేక్షణకు పంపించడం లేదని, వారికి కమిషన్ల పట్ల తప్ప రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వరదకు పంట కొట్టుకపోయిన రైతుకు 25వేల రూపాయలు, పొలాలలో ఇసుక మేటలు కట్టిన రైతుకు ఎకరానికి 50వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట రమేష్, భీంగల్ పట్టణ అధ్యక్షులు నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర,మండల ఉపాధ్యక్షులు జీవన్, మండల బీసీ సెల్ నాయకులు రాజు, చరణ్ గౌడ్, రాజు, రమేష్ రెడ్డి, ఆరికెల సాయిలు, రాజేష్, సురేష్, కన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

- ఎమ్మెల్యే ఈటల రాజేందర్
- వరద బాధిత కుటుంబాలను పరామర్శించిన ఈటల
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ

జమ్మికుంట, జులై 29 (మనం న్యూస్): భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద 25 వేల రూపాయల పరిహారాన్ని అందించి ఆదుకోవాలని బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, అంబేద్కర్ కాలనీలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముంపుకు గురై దెబ్బతిన్న రోడ్లు, ఇండ్లు, వరద కాలువను పరిశీలించిన ఆయన బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చి అధైర్య పడవద్దని ప్రజలకు ధైర్యం చెప్పారు. అనంతరం ఈటల మాట్లాడుతూ జమ్మికుంట హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రతివర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులే నెలకొంటున్నాయన్నారు. మాటలు కోటలు దాటుతున్నాయికానీ, చేతలుఊరు కూడా దాటడం లేదని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శన మన్నారు. కొత్తపల్లి నుండి అండర్ బ్రిడ్జి ద్వారా వర్షాకాలం భారీగా వరద నీరు వచ్చి హౌసింగ్ బోర్డ్ కాలనీ ముంపునకు గురవుతుందని కాలనీవాసులు తమ బాధలు ఎన్నిసార్లు అధికార పార్టీ దృష్టికి తీసుకువచ్చిన వారు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. హౌసింగ్ బోర్డ్‌కు శాశ్వత పరిష్కారం చూపాలని లేకపోతే భవిష్యత్తులో మరింత నష్టం వాటిల్లే పరిస్థితి ఉంటుందన్నారు. నష్టపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన కుటుంబాలకు తనవంతు సహాయం చేస్తానని ప్రస్తుతానికి కాలనీలో నష్టపోయిన వారికి బియ్యాన్ని పంపించాల్సిందిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, సర్పంచ్ లు నేరెళ్ల మహేందర్ గౌడ్, కంకణాల సురేందర్ రెడ్డి, జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, పల్లెపు రవి దళిత నాయకుడు రాచపల్లి వెంకటేష్ మైనార్టీ నాయకుడు షఫీఖాన్ జిల్లా ఎస్టి మోర్చా నాయకులు తిరుపతి శ్రీనివాస్ బిజెపి నాయకులు మాటం వెంకటేష్ సట్ల సునీల్ కుమార్ గౌడ్ గండికోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలానికి రూ. వెయ్యి కోట్ల హామీ ఏమైంది..?

- ఏడాది గడిచినా పైసా ఇచ్చింది లేదు
- మళ్లీ అధికారం కోసం పాకులాట
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భద్రాచలానికి, మున్నేరుకు ఆర్‌సీసీ వాల్స్ నిర్మాణం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మున్నేరు ముంపు బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ఖమ్మం, జూలై 29 (మనం బ్యూరో) : మాట తప్పం.. మడంతిప్పం అని చెబుతూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం కలేనని, ఆ కలలన్ని కలలాగానే మిగిలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మున్నేరు ముంపు బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీలో భాగంగా బొక్కల గడ్డలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన వరద బాధితులందరికీ నిత్యావసర వస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. గతేడాది భద్రాచలంలో ఏర్పడిన వరదల సందర్భంగా ఆ ప్రాంతంలో పర్యటించిన సీఎం కేసీఆర్ రూ. వెయ్యి కోట్లును ప్రకటించారని, కానీ ఏడాది గడుస్తున్నా నేటికీ పైసా ఇచ్చింది లేదని దుయ్యబట్టారు. ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు కట్టిస్తామని, పాడైపోయిన ఇళ్లను మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. మళ్లీ వర్షాకాలం వచ్చి వరదలు వచ్చినా ఆ హామీల్లో ఒకటి కూడా నేరవేర్చలేదని ఆరోపించారు.పైగా వాటన్నింటిని పక్కనపెట్టి రాబోయే ఎన్నికల్లో తమను గెలిపించాలని బిల్డింగ్లు, భవనాలు నిర్మిస్తామని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆ పార్టీ నేతలు తిరుగుతున్నారన్నారు. కానీ వారి మాటలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరని, ఖచ్చితంగా రాబోయే మూడు నెలల్లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వచ్చి తీరుతుందని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చి మనమంతా కానుకగా ఇవ్వాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అటు భద్రాచలంలో ఇటు ఖమ్మం మున్నేరుకు ఆర్‌సీసీ వాల్స్ ఏర్పాటు చేయిస్తా మని హామీ ఇచ్చారు. కాంక్రీటు వాల్‌కు, మట్టిగోడలకు తేడా తెలియని ప్రజాప్రతినిధులు నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారి మాటలకు కాలం చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మంత్రి పువ్వాడ, ఇతర బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి విమర్శించారు. ఎవరూ అధైర్యప డొద్దని వచ్చే వర్షాకాలం నాటికి శాశ్వతమైన పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తుందని పేర్కొన్నారు. మరమ్మత్తులకు గురైన ఇండ్ల బాధితులకు కుటుంబానికి రూ. 25వేల చొప్పున, వరదల కారణంగా వ్యక్తులు చనిపోయిన కుటుంబాలకు రూ. పది లక్షలను ఎక్స్ గ్రేషియేగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, చావా శివరామకృష్ణ, రాంరెడ్డి చరణ్ రెడ్డి, పార్టీ నగర ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్, కొప్పెర ఉపేందర్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్, మందడపు తిరుమల రావు, కొంగర జ్యోతిర్మయి, చింతమళ్ల గురుమూర్తి, నవాజ్, బీరేష్, రామకృష్ణ, తుపాకుల మధు, నాగరాజు, మధుసూధన్ రెడ్డి, బోజె ర్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

కెసిఆర్ హామీ ఏమైంది..?

- ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే భద్రాచలం ప్రజలకు ఇబ్బందులు
- సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క

భద్రాచలం ,జూలై 29 (మనం న్యూస్): అసెంబ్లీలో శాసనసభ్యుడు పొదెం వీరన్న పలుమార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించినా, భద్రాచలం ప్రాంతాన్ని తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాచల ప్రాంతానికి ఈరోజూ ఈ దుస్థితికి రావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమే కారణమన్నారు. మే నెలలో జరగాల్సిన వరద రివ్యూ మీటింగ్ జూన్, జూలై లో పెట్టి జిల్లా మంత్రి సో రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. భద్రాచలం ప్రాంత సమస్యల గురించి అసెంబ్లీ సాక్షిగా శాసనసభ్యుడుపొదెం వీరయ్య పలుమార్లు సీఎంకి చెప్పినా ముందస్తు చర్యలు చేపట్టడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. తొలుత భద్రాచలం కరకట్ట రామాలయం వద్ద స్లూయిజ్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసన సభా పక్ష నేత భట్టి విక్రమార్క మల్లు భద్రాచలం ఎమ్మెల్యే పొడెం వీరయ్య పరిశీలించారు. స్లుయిజ్ ,మోటార్ల పనితీరు అడిగి తెలుసుకున్న భట్టి విక్రమార్క పాత మోటార్లు, అద్దె మోటార్లతో కాలం వెళ్లదీస్తు న్నారని దుయ్యబట్టారు. సమయానికి మోటార్లు పనిచేయ కపోవడం వలన భద్రాచలంలో ప్రతి ఏడాది వచ్చే గోదావరి వరదలకు రామాలయ దుకాణాలు, పరిసర ప్రాంతాలు తీవ్రంగా నష్టపో తున్నాయ న్నారు. ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించి తిండి పెట్టకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని విమర్శించారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్, ప్రభుత్వ విప్‌రేగా కాంతారావు చేసే పర్యటనల వల్ల ప్రజల సమస్యలుతీరవని, ఇప్పటికైనా కేసీఆర్ హామీ ఇచ్చిన 1000 కోట్ల నిధులను విడుదల చేసి భద్రాచలం ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్, అడబాల వెంకటేశ్వరరావు, తాండ్ర నరసింహారావు, బంధం శ్రీనివాస్‌గౌడ్, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతరేల సుధీర్, ఎడారి ప్రదీప్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, పందాల సరిత, తుమ్మల రాణి, పుట్ట జానకిరాణి, గౌరీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి యూత్ కాం గ్రెస్ శ్రేణులు, మహిళా కాంగ్రెస్ శ్రేణులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (మనం న్యూస్): వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ కవిత అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో శనివారం ఫోన్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలు, వరద బాధిత ప్రాంతాలను పర్యటించి ప్రజలకు అండగా నిలవాలని బిఆర్ఎస్ క్యాడర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సహాయ సహకారాల కోసం అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాలను, వరద బాధిత ప్రాంతాలను సందర్శించి ప్రజలకు సహాయ సహకారాలు అందిం చాలని, ప్రజ లకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా చూడాలని, కనీస అవ సరాలకు లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచ నలిచ్చారు. వైద్యం, ఆహారం, విద్యుత్, రోడ్డు సౌకర్యాల పునరుద్ధ రణ కోసం ఎక్కడికక్కడ త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికా రులకు చెప్పారు.

భద్రకాళి చెరువుకు గండి

- లోతట్టు కాలనీల్లో వరదనీరు
- గండి పూడ్చివేతకు అధికారుల చర్యలు

వరంగల్, జూలై 29 (మనం న్యూస్): వరంగల్‌లోని చారిత్రక భద్రకాళి చెరువుకు గండిపడింది. ఎగువనుంచి వరద పోటెత్తడంతో చెరువులోకి భారీగా నీరు వచ్చిచేరింది. సామర్థ్యానికి మించి వరద రావడంతో చెరువు కట్ట తెగిపోయింది. దీంతో పోతననగర్, రంగంపేట, భద్రకాళి ఆలయ పరిసర ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది. అయితే అప్రమత్తమైన వరంగల్ నగరపాలక సంస్థ సిబ్బంది హుటాహుటిని గండిపడిన ప్రాంతానికి చేరుకున్నారు. చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టారు. కాగా, చెరువుకు గండిపడిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. లోతట్లు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువుకు గండి పడిందని నగర ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆ గండిని పూడ్చే చర్యలు తీసుకుంటున్నామని వరంగల్ మేయర్ గుండు సుధారాణి వెల్లడించారు. మునిసిపల్ మంత్రి కేటీఆర్ కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పర్యవేక్షిస్తున్నారని ఆమె తెలిపారు. వరద ఉధృతికి పోతననగర్ వైపు భద్రకాళి చెరువుకు గండిపడింది. దీంతో ముంపు ప్రాంత ప్రజలు వెంటనే ఇళ్లను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. వరంగల్ జిల్లాలో వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో భద్రకాళి చెరువుకు వరద పోటెత్తింది. వరద ఎక్కువగా కావడంతో భద్రకాళి చెరువు పొంగిపొర్లుతోంది. భద్రకాళి చెరువు ఒకసారి గండిపడడంతో పోతననగర్, సరస్వతి నగర్‌కు ప్రమాదం పొంచి ఉంది. దీంతో ఆయా కాలనీలో నివాసిస్తున్న ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- పల్లె ప్రగతితో మారిన గ్రామాల రూపురేఖలు
- రైతులు, రైతు కూలీలకు చేతి నిండ పనులు
- పని చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జులై 29 (మనం న్యూస్): సిఎం కేసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, విద్యుత్, రవాణా వ్యవస్థల తీరు సంపూర్ణంగా మారిపోయాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో కాంగ్రెస్ పార్టీ నుండి గట్లఖానాపూర్, నాగులకుంటతండా, గొర్మిలకుంట తండా వాసులు మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలు పార్టీలోకి ఆహ్వా నించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. బిఆర్ఎస్‌తోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు.

అలాగే సాగునీటి రాకతో సాగు పెరిగి గ్రామాల నుండి వలసలు ఆగిపోయాయని, వలసెల్లిన దుస్థితి నుండి మన గ్రామాలకే వలసలు వస్తున్నారని తెలిపారు. ప్రతి చేనుకు నీరు, ప్రతి చేతికి పని లక్ష్యంగా సిఎం కేసిఆర్ పని చేస్తున్నారని గుర్తు చేశారు. దేశంలోనే తలసరి ఆదాయంలో తెలంగాణ ముందుందన్నారు. పని చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. గట్లఖానాపూర్, నాగులకుంట తండా, గొర్మిల కుంట తండాకు బీటీ రహదారి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని

మంత్రి హామీ ఇచ్చారు. సమావేశంలో గట్లఖానాపూర్ సర్పంచు హన్మంతు, వార్డు మెంబర్ పాత్లావత్ కృష్ణ, మణ్యం, పాత్లావత్ తిరుపతి, అంగోత్ మణ్యం, అంగోత్ శ్రీను, గోపాల్, రవి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదు

- ముంపు ప్రాంతాల్లో రేవంత్ రెడ్డితో పర్యటించిన ఎల్బీనగర్ ఇంచార్జ్, మల్‌రెడ్డి రామ్ రెడ్డి

ఎల్బీనగర్, జూలై 29, (మనం న్యూస్): మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించిన స్థానిక ఎంపీ, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాగోల్, హస్తినాపురం, డివిజన్లో ముంపు ప్రాంతాలను సందర్శించి, స్థానిక ప్రజలను కాలనీ వాసులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. మున్సిపల్ అధికారులను పిలిపించి ముంపు ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయ డం సరికాదన్నారు. వర్షాల నేపథ్యంలో విపత్కర పరిస్థితిలో ఇప్పటి వరకు ఒక్క అధికారుల సమావేశం నిర్వహించకుండా,పార్టీ ఫిరా యింపు సమావేశాలు కండువా కప్పుకునే సమావేశాలు నిర్వ హించడం సిగ్గు చేటు అన్నారు. ఒక మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ వరద ముంపు ప్రాంతాలను సందర్శించకుండా, వరద బాధితులకు అండగా ఉంటూ వరద సహాయం అందించకుండా, తన పుట్టినరోజు పేరిట విలాసవంతమైన జీవితం గడపడం సభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, 2018 లో ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వంతో కొట్లాడి ఎల్బీనగర్ నియోజక వర్గాన్ని చేస్తాడు అని గెలిపిస్తే ప్రతిపక్షంలో ఉంటే అభివృద్ధి చేయలే నని అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్న అని చెప్పి, సొంత స్వలాభం కోసం రియల్ అభివృద్ధి కోసమే పార్టీ మారారు అని అన్నారు. అదేవిధంగా మూసి నది డెవలప్మెంట్ చైర్మన్‌గా ఉండి,మూసి నదిని పట్టించు కోకుండా అక్రమ సొమ్ముని మూట కట్టుకొని,ఎల్బీనగర్ నియోజక వర్గం ప్రజలను మూసీ నదిలో నట్టేట ముంచిన ఘనత సుధీర్ రెడ్డిది అని అన్నారు. ప్రజలను మభ్యపెడుతూ నీతి మాటలు మాట్లాడుతూ అభివృద్ధి కోసమే పార్టీ మారినా అనే నీతి మాటలు పలికే దద్దమ్మ సుధీర్ రెడ్డి, ఇకపై అభివృద్ధి అనే మాట మాట్లాడే అర్హత సుధీర్ రెడ్డికి లేదు అన్నారు. అదేవిధంగా ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గ జిహెచ్ఎంసి పరిధిలో ప్రతి అభివృద్ధి పనులలో, స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అవినీతి, కమిషన్లకు పాల్పడుతూ ప్రతి అభివృద్ధి పనిలో నిర్లక్ష్యం చేస్తున్నారు అని సుధీర్ రెడ్డిపై మండిపడ్డారు. మూసినది డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉండి మూసినది ముంపు బాధి తులను కూడా పరామర్శించకుండా, ముసినది సొమ్మును మూట కట్టుకొని, ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడానికి సిగ్గుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, ఇంచార్జ్ మల్ రెడ్డి రామిరెడ్డి, జెక్కిడి ప్రభాకర్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిండి శశిధర్ రెడ్డి,పనాల జైపాల్ రెడ్డి ఐఎన్‌టియుసి అధ్యక్షులు మిద్దెల జితేందర్, జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, పలు డివిజన్‌ల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దాడులను నిరసిస్తూ శాంతి ర్యాలీ

బాలసముద్రం, జూలై 29, మనం న్యూస్ : త్రినగర క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక, త్రినగర క్రైస్తవ సహవాసం, కాథలిక్ సంఘములు, వరంగల్ క్రిస్టియన్ సొసైటీ, టీబీవైఎఫ్, ఎబెనిజర్ పాస్టర్స్ ఫెలోషిప్, ఇతర పాస్టర్స్, క్రైస్తవుల ఫెలోషిప్ ఆధ్వర్యంలో దేశంలో క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా తేదీ 31-07-2023 సోమవారం క్రైస్తవుల నిరసనగా శాంతి ర్యాలీకి పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమానికి క్రైస్తవులు ఏక కంఠంతో సంఘటితమై కదలి రావాలని కోరారు. వరంగల్ నుండి మన్న చర్చి, హాసన్‌పర్తి నుండి హనుమకొండ, ఖాజిపేట నుండి హనుమకొండ మిషన్ హాస్పిటల్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించనున్నారు. దేశంలో మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న క్రైస్తవులపై దాడులు, మహిళలపై అత్యాచారం చేసి, నగ్నంగా ప్రదర్శన నిర్వహించి, చిత్ర హింసలకు గురిచేసి చంపిన సంఘట దేశ చరిత్రలో మొదటి సారిగా జరగడం తలదించుకునేలా ఉంది. ఈ కార్యమంలో బిషప్ ఉడుముల బాల, జాన్ మార్కండేయ, రెవరెండ్ డా ఐజాక్, రెవరెండ్ జోసెఫ్ ప్రభాకర్, రెవరెండ్ ఎంఎస్ రాజు, ఇమ్మాన్యూల్, దీన్ దయాళ్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, దయాకర్, దానం, వినయ్, సురేందర్, క్రిస్టోఫర్, జీవన్ పాల్గొన్నారు.

మీడియాను విద్యాసంస్థల్లోకి అనుమతించకపోవడం సిగ్గుచేటు

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

మంచిర్యాల, జూలై 29 (మనం న్యూస్): ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియాను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోకి అనుమతించకూడదని సర్కులర్ జారీ చేయడం సిగ్గుచేటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు ఒక ప్రకటనలో విమర్శించారు. మీడియాను అనుమతించకపోవడానికి పాఠశాలలో అంతలా ఏం జరుగుతుందని ప్రశ్నించారు. ఇదివరకే ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ అరకొర సౌకర్యాలతో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నా యని పేర్కొన్నారు. ఇప్పుడు మీడియాను పాఠశాలల్లోకి అనుమతించక పోతే వాళ్ల ఆగడాలు మితిమీరిపోయే ప్రమాదం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పాఠశాలల్లోకి మీడియాను అనుమతించకపోవడానికి కారణమేంటో ప్రభుత్వం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా స్వేచ్ఛను హరించే ప్రభుత్వ యత్నాలను జర్నలిస్ట్ సంఘాలు చూస్తూ ఊరుకోవని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాలి

- ప్రభుత్వం వాడుకున్న రూ. 3,400కోట్లను విడుదల చేయాలి
- ఆర్టీసీలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలి
- కార్మికులపై యాజమాన్యం వేధింపులు మానుకోవాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జూలై 29, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ ప్రముఖ పాత్ర పోషించిందని, ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో మినీ ఫంక్షన్ హాల్‌లో 'సేవ్ ఆర్టీసీ' అనే అంశంపై సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు, ఆర్టీసీ పరిరక్షణ, ఆర్టీసీ కార్మికుల స్థితి గతులపై శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, సిపిఎం జిల్లా నాయకులు వి. పర్వతాలు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం. శ్యాం ప్రసాద్ రెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తైలి, శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యా సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, బిఎంపి నాగర్ కర్నూల్ ఇన్‌ఛార్జ్ గడ్డం విజయ్, బిఎస్పీ మండల అధ్యక్షులు కళ్యాణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జిలు మాట్లాడారు. ఆర్టీసీని కాపాడుకునే బాధ్యత ప్రజలదేనని, కేంద్ర ప్రభుత్వం అడుగు జాడల్లో నడవడం ప్రమాదకరమని పిలుపునిచ్చారు. కేంద్రం 44 చట్టాలను రద్దు చేసిందని, అందులో ట్రేడ్ యూనియన్ చట్టం అని, ఇప్పుడు ఆర్టీసీలో యూనియన్‌లను బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కార్మికులను యాజమాన్యాలు వేదిస్తున్నాయని, వెంటనే ఆర్టీసీలో ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న రూ. 3,400కోట్లను వెంటనే విడుదల చేయాలని, రూట్ల ప్రయివేటీకరణ ఆపాలని, సిపిఎఫ్ డబ్బులు రూ. 1040కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం బానిసలుగా చూస్తుందని, ఆర్టీసీ పరిరక్షణలో కేసిఆర్ ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు.

ప్రజా రవాణా సంస్థగా గాకుండా లాభ, నష్టాల ప్రాతి పదికన చూస్తూ నిధులు ఇవ్వడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో ఏఐటియుసి, సిపిఐ 21 రోజుల పోరాట ఫలితంగానే ఆర్టీసీని కాపాడినట్లు గుర్తు చేశారు. అన్నీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ప్రజా సంస్థ ఆర్టీసీని కాపాడుకోవడం కోసం మరో తెలంగాణ ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కమ్యూనిస్టులే ఆర్టీసీని కాపాడారని గుర్తు చేశారు. ప్రజల కు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పిస్తూ పోరాటాలకు సిద్ధమైతేనే ఆర్టీసీని కాపాడుకోవచ్చని వక్తలు రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపునిచ్చారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



- మాజీ మంత్రి డాక్టర్ చిన్నారెడ్డి
- చిన్నా రెడ్డిని సన్మానించిన పెద్దగూడెం ప్రజలు

వనపర్తి ప్రతినిధి, జూలై 29 (మనం న్యూస్) : మత సామరస్యానికి ప్రతీక మొహరం అని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పెద్దగూడెంలోని పీర్లను చిన్నా రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు చిన్నా రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. పీర్ల పండుగ హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా ఐక్యమత్యంతో కలిసి కట్టుగా ఘనంగా జరుపుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ పీర్ల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పీర్లను దర్శించుకొని జిల్లా ప్రజలు అందరూ సంతోషంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు కొండన్న, వెంకటయ్య, బాలరాజు, రాములు, కురుమూర్తి, రొయ్యల శివన్న, నవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, దిలీప్, పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, పెద్దగూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహితీ శిఖరం డాక్టర్ సినారె

వనపర్తి ప్రతినిధి, జూలై 29, (మనం న్యూస్): తెలుగు సాహిత్యాన్ని నిత్యం అర్చించిన సాహితీ శిఖరం డాక్టర్ సి. నారాయణ రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్‌నాథ్ రెడ్డి పేర్కొన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో వనపర్తి రేడియంట్ హై స్కూల్‌లో డాక్టర్ సి.నా.రె 92వ. జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సి.నా.రె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలోని అన్నీ ప్రక్రియల్లో అద్భుతమైన రచనలు చేసిన కవి, సాహితీ వేత్త, సినీగేయ రచయిత డాక్టర్ సి. నారాయణ రెడ్డి అని కొనియాడారు. తెలుగులోనే గాక ఉర్దూ, సంస్కృతం, పారసీ భాషల్లో ఆయనకు చక్కని ప్రవేశం ఉందన్నారు. నూటకి పైగా గ్రంథాలను తెలుగులో వెలువరించిన ఆయన రచనలు ఇంగ్లీష్, కన్నడం, మలయాళం, ఫ్రెంచ్ మొదలగు భాషల్లోకి అనువాదం అయ్యాయని వివరించారు. కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. సి.నా.రె పలు విశ్వవిద్యాలయాలకు ఉప కులపతిగ, రాజ్యసభ సభ్యునిగా పని చేశారని గుర్తు చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ, జ్ఞానపీఠ, పద్మ భూషణ్ పురస్కారాలను అందుకున్న ఆయనకు అభిమానులున్నారని తెలిపారు. కార్యక్రమంలో సాహితీ వేత్తలు కె. నారాయణ రెడ్డి, జనజ్వాత, భైరోజు చంద్రశేఖర్, బి. శ్రీనివాసులు, డి. రాములు సత్తార్, బండారు శ్రీనివాస్, శ్యాం సుందర్, ఉప్పరి తిరుమలేష్, రాంరెడ్డి, గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మమత భౌతిక కాయానికి నివాళ్లు

వనపర్తి ప్రతినిధి, జులై 29 (మనం న్యూస్) : నాగోల్‌లోని రేవల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాడల నర్సింహ కోడలు మమత అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్యా రెడ్డి అక్కడికి చేరుకొని మమత పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వారితోపాటు రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు, సీనియర్ నాయకులు భాస్కర్ తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అడ్మిషన్‌కు రేపు చివరి తేదీ

నాగర్ కర్నూల్ ప్రతినిధి, జూలై 29 (మనం న్యూస్) : చదువు మధ్యలోనే ఆపేసిన ఆసక్తి గల యువతీ, యువకులు, గృహినులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్ పొందేందుకు ఈ నెల 31 చివరి తేదీ అని నాగర్ కర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయ కర్త వర్కాల శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్, ఐటిఐ, ఏదైనా రెండేళ్ల డిప్లమా కోర్స్ పూర్తి చేసిన వారు డిగ్రీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. చదువు మధ్యలోనే ఆపేసిన గృహిణులు, యువతీ, యువకులు, ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం సెల్ నెం : 7382929779ను సంప్రదించాలని ఆయన సూచించారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

వనపర్తి ప్రతినిధి, జూలై 29, (మనం న్యూస్), : ముస్లిం సోదరులు జరుపుకునే మొహరం నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ సాగుతుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర వ్యాప్తంగా హిందూ, ముస్లిం సోదరులు తరతరాలుగా మొహరం పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటార న్నారు. పీర్ల పండుగ పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహరం నిలిచిందన్నారు. హసన్, హుస్సేన్‌లను హిందువులు ఆశన్న, ఊశన్నలనే పేర్లతో పీరీలను ఎత్తుకొని పాటలు పాడుకుంటూ నిప్పుల గుండాలపై నడుస్తారని తెలిపారు. గంగా జమున తెహజీబ్‌కు ప్రతీకగా నిలిచి దేశానికి ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహరం నింపుతుందన్నారు.

మొహర్రం ఉత్సవాలకు తూడి మేఘారెడ్డి రూ.50వేల విరాళం

వనపర్తి ప్రతినిధి, జూలై 29 (మనం న్యూస్): ఖిల్లాఘనపూర్ మండలం మహ్మదుస్సేన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న మొహరం ఉత్సవాలకు నియోజకవర్గ నేత, పెద్దమందడి ఎంపిపి తూడి మేఘారెడ్డి రూ. 50వేల విరాళంను మసీద్ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. మత సమరస్యానికి ప్రతీకలుగా జరుపుకునే పండుగలను అందరూ కలిసి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఘణపూర్ మాజీ జెడ్పిటిసి కె. రమేష్ గౌడ్, బలిజపల్లి సురేందర్, సోలిపూర్ ఖలీల్, టిఎంఆర్ యువసేన సభ్యులు శశివర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మసీద్ కమిటీ సభ్యులు మేఘారెడ్డికి అభినందనలు తెలిపారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం, ఆసిఫాబాద్, జూలై 29, (మనం న్యూస్): జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడే వరద పరిస్థితులపై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎగువ ప్రాంతాలతో పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద పరిస్తులు ఏర్పడనున్నాయని, ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు అత్యవసర సేవలందించేందుకు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సహాయం కోసం 63046 86505 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రాణహిత నదితో పాటు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అధికార యంత్రాంగం ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించాలని కోరారు.

రెండో వన్డేకు వర్షం అంతరాయం..

సగం వికెట్లు కోల్పోయిన టీమిండియా

భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న కీలకమైన రెండో వన్డేకు వరుణుడు అంతరాయం కలిగించాడు. 24.1 ఓవర్ వద్ద చినుకులు మొదలయ్యాయి. దాంతో అంపైర్లు మ్యాచ్ నిలిపివేశారు. అప్పటికి టీమిండియా స్కోర్.. 113/5. విండీస్ తక్కువ అంచనా వేసిన భారత బ్యాటర్లు ఒక్కొక్కరుగా పెవిలియన్కు క్యూ కట్టారు. దాంతో, మన జట్టు ఆట మొదటి వన్డేలో విండీస్ను తలపించింది. తొలి వన్డేలో తేలిపోయిన విండీస్ ఆటగాళ్లు ఈ మ్యాచ్లో అద్భుత ఫీల్డింగ్తో ఆకట్టుకున్నారు. తొలిసారిగా విరాట్ కోహ్లీ, కెప్టెన్ రోహిత్ శర్మ లేకుండా బరిలోకి దిగిన భారత జట్టు మూల్యం చెల్లించుకుంది. శుభారంభం దక్కినా ఉపయోగించుకోలేకపోయింది. ఓపెనర్ ఇషాన్ కిషన్(55) రెండో హాఫ్ సెంచరీతో రాణించాడు. అయితే.. శుభ్మన్ గిల్(34), ఇషాన్ జోడీని గుడకేశ్ మోతీ విడదీశాడు. అక్కడితో వికెట్ల పతనం మొదలైంది. విండీస్ బౌలర్ల ధాటికి సంజూ శాంసన్ (9), అక్షర్ పటేల్(1), హార్దిక్ పాండ్యా(7) స్వల్ప వ్యవధిలో ఔటయ్యారు. శాంసన్ ఔట్ కాగానే సూర్యకుమార్ యాదవ్ క్రీజులోకి వచ్చాడు. కానీ, అప్పటికే వాన మొదలవ్వడంతో ఇరుజట్లు డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లాయి.

సిక్సులు బాదకుంటేనేం..

కోహ్లీ ఆట కనులవిందుగా అనిపిస్తుంది : విండీస్ దిగ్గజం

భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆట గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే ఈ ఛేజ్ మాస్టర్ ఎన్నో రికార్డులు బద్ధలు కొట్టాడు. తన అద్వితీయ ప్రతిభతో మాజీలచే ప్రశంలందుకున్నాడు. తాజాగా కోహ్లీని వెస్టిండీస్ లెజెండరీ క్రికెటర్ కర్టీ అంబ్రోస్ ఆకాశానికెత్తేశాడు. విరాట్ ఆడుతుంటే కనుల విందుగా అనిపిస్తుందని అన్నాడు. అంతేకాదు అతను అందరిలా సిక్సులు బాదకున్నా, దూకుడుగా ఆడకున్నా వేగంగా పరుగులు చేస్తాడని తెలిపాడు.

'కోహ్లీ అందరిలా సిక్సులు కొట్టే క్రికెటర్ కాదు. అలాగని అతను బంతిని స్టాండ్స్ దాటించలేడని కాదు. కానీ.. సిక్సులు బాదేవాళ్లకంటే వేగంగా పరుగులు సాధిస్తాడు. అదే అతడి ప్రత్యేకత' అని అంబ్రోస్ వెల్లడించాడు. ఒకప్పుడు విండీస్ మేటి బౌలర్లలో ఒకడైన అంబ్రోస్ 2000 సంవత్సరంలో ఆటకు వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం కామెంటేటర్గా కొనసాగుతున్నాడు.

రికార్డుకు సెంచరీ దూరంలో..

భారత గొప్ప ఆటగాళ్లలో ఒకడైన కోహ్లీ ఈమధ్యే 76వ అంతర్జాతీయ సెంచరీ బాదాడు. రెండేళ్ల క్రితం ఫామ్ కోల్పోయిన ఇప్పుడు వరుస శతకాలతో చెలరేగుతున్నాడు. నిరుడు ఆసియా కప్తో మొదలు.. వన్డేలు, టెస్టుల్లోనూ సెంచరీతో రాణించి విమర్శకుల నోళ్లు మూయించాడు.

నాలో ఇంకా చాలా ఆట ఉంది..

జట్టును వీడనంటున్న వెటరన్ పేసర్

ఇంగ్లండ్ వెటరన్ పేసర్ జేమ్స్ అండర్సన్ ఇప్పుడప్పుడే.. కెరీర్కు వీడ్కోలు పలికే ఆలోచన లేదని వెల్లడించాడు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఇంగ్లండ్కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ సీనియర్ పేసర్.. సొంత గడ్డపై ఆస్ట్రేలియాతో జరుగుతున్న యాషెస్ సిరీస్లో పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న విషయం తెలిసిందే. ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్లో కేవలం ఒక్క వికెటే తీసిన అండర్సన్.. గత నాలుగు మ్యాచుల్లోనూ నాలుగే వికెట్లు పడగొట్టాడు.

దీంతో యాషెస్ సిరీస్ తర్వాత జిమ్మీ.. అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకుంటాడనే ప్రచారం ఊపందుకుంది. అయితే.. అండర్సన్ మాత్రం తనలో ఇంకా చాలా క్రికెట్ మిగిలే ఉందని.. ఇప్పుడప్పుడే తప్పుకునే ఆలోచన చేయడం లేదని వ్యాఖ్యానించాడు.

ఎంతో ఫిట్గా ఉన్నా

'నా బౌలింగ్లో ఎలాంటి సమస్య లేదు. చాలా నియంత్రణతో బౌలింగ్ చేస్తున్నా. గత మూడు, నాలుగేండ్ల నా ప్రదర్శన గమనిస్తే ఇది స్పష్టమవుతుంది. శారీరకంగా, మానసికంగా ఫిట్గా ఉన్నా. రోజు రోజుకు బౌలింగ్ నైపుణ్యాలను మరింత మెరుగు పర్చుకుంటున్నా. నాలో ఇంకా చాలా ఆట మిగిలే ఉంది. జాతీయ జట్టు కోసం ఏం చేసేందుకైనా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా' అని అండర్సన్ పేర్కొన్నాడు. అండర్సన్ ప్రస్తుత వయసు 40 ఏళ్లు. త్వరలోనే 41వ పుట్టినరోజు చేసుకోబోతున్నాడు. పెద్ద వయసులోనూ యువకులతో పోటీ పడి బౌలింగ్ చేస్తూ క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాడు. ఇంగ్లండ్ తరఫున అండర్సన్ 182 టెస్టులాడి 689 వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు ప్రపంచలో అత్యధిక వికెట్లు పడగొట్టిన పేసర్గా చరిత్రకెక్కాడు. ఇక 194 వన్డేల్లో జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన జిమ్మీ 269 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. పరిమిత ఓవర్ల క్రికెట్కు ఎప్పుడో దూరమైన అండర్సన్ ప్రస్తుతం టెస్టుల్లో మాత్రమే కొనసాగుతున్నాడు.

విండీస్‌తో రెండో టెస్టుకు వాళ్లిద్దరికి రెస్ట్..

వీళ్లిద్దరికీ చాన్స్..!

వన్డే క్రికెట్ చరిత్రలో తొలిసారి ప్రపంచకప్నకు అర్హత సాధించలేకపోయిన వెస్టిండీస్తో వన్డే సిరీస్ కు ప్రధాన ఆటగాళ్లను ఎంపిక చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతుండటంతో.. బీసీసీఐ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మూడు మ్యాచ్ల సిరీస్లో భాగంగా గురువారం జరిగిన తొలి వన్డేలో కనీస ప్రతిఘటన చూపలేక పోయిన కరీబియన్లు.. మరీ గల్లీ టీమ్ తరహాలో 114 పరుగులకే ఆలౌటయ్యారు. దీంతో ఛేదనలో ప్రయోగాలకు దిగిన టీమ్ఇండియా 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరింది. అయితే ఆ మ్యాచ్లో కోహ్లీ బ్యాటింగ్కు దిగకపోగా.. రోహిత్ ఆఖర్లో క్రీజులో అడుగుపెట్టాడు. నానాటికి తీసికట్టులా మారుతున్న వెస్టిండీస్ జట్టు ప్రదర్శనకు పోటీనిచ్చేందుకు ప్రధాన ఆటగాళ్ల అవసరం లేదని ఇప్పటికే సునీల్ గవాస్కర్ సెలెక్షన్ కమిటీపై ఆగ్రహం వ్యక్తం చేయగా.. వన్డే ప్రపంచకప్ నేపథ్యంలో యువ ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు ఇవ్వాల్సిం దేనని మాజీ క్రికెటర్ అభిప్రాయపడుతున్నారు. ఫలితంగా.. విండీస్తో రెండో వన్డేకు రోహిత్, కోహ్లీకి విశ్రాంతి నిచ్చారు. హిట్మ్యాన్ గైర్హాజరీలో.. హార్దిక్ పాండ్యా జట్టుకు సారథ్యం వహిస్తుండగా.. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్కు టీమ్లో చోటు దక్కింది. చాన్నాళ్లుగా ఈ అవకాశం కోసం నిరీక్షి స్తున్న సంజూ ఎలా వినియోగించుకుంటాడో చూడాలి. పిచ్ స్పిన్కు అనుకూ లించనున్న నేపథ్యంలో అదనపు స్పిన్నర్గా అక్షర్ పటేల్కు చోటు దక్కింది. ఈ ఏడాది స్వదేశంలో వన్డే ప్రపంచకప్ జరుగనుండగా.. దాని కోసం బీసీసీఐ యువ ఆటగాళ్లను పరీక్షించాలని భావిస్తున్నది. ఈ మ్యాచ్లో పూర్తిగా యువ ఆటగాళ్ల మీద బాధ్యత వేసింది. 'రోగి కోరుకున్నదే.. వైద్యుడు సూచించి నట్లు'.. టాస్ గెలిచిన వెస్టిండీస్.. భారత జట్టును బ్యాటింగ్కు ఆహ్వానిం చింది. మరి యంగ్ గన్స్ ఏమాత్రం స్కోరు చేస్తారో చూడాలి!

మనం సినిమా
manamcinema

అనుష్క కమ్‌బ్యాక్ చిత్రం వాయిదా.!

మన టాలీవుడ్ లేడీ సూపర్ స్టార్ హీరోయిన్ అనుష్క చాలా కాలం గ్యాప్ తర్వాత హీరోయిన్గా చేసిన లేటెస్ట్ చిత్రమే మిస్ శెట్టి మిస్టర్ పాలిశెట్టి. మరి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పాలిశెట్టి హీరోయిన్గా దర్శకుడు మహేష్ తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ చిత్రం ఇది. మరి ఇప్పటికే వచ్చిన అన్ని ప్రమోషనల్ కంటెంట్కి ప్రామిసింగ్ రెస్పాన్స్ రాగా ఈ చిత్రం రిలీజ్ కోసం అయితే ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తూ వచ్చారు. అయితే రిలీజ్ని మేకర్స్ బహుశా వాయిదా వేయివచ్చని లీసెంట్గా ఓ బజ్ రాగా దీనిపై అయితే నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ వారు క్లారిటీ ఇచ్చారు. ఇంకా సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉన్నందున ఆల్రెడీ అనౌన్స్ చేసిన ఆగస్ట్ 4న అయితే సినిమా రిలీజ్ చేయడం లేదు అని కన్ఫర్మ్ చేశారు. ఇక అలాగే ఈ చిత్రం కొత్త డేట్ని కూడా అతి త్వరలోనే అనౌన్స్ చేస్తామని తెలిపారు.

కావ్యను అలా చూడలేక ఛానల్ మార్చేసేవాడిని..

సన్ రైజర్స్ టీంపై రజనీ కామెంట్స్

చెన్నైలో జైలర్ ప్రీ రిలీజ్ వేడుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో అనురుధ్ స్పెషల్ పర్ఫార్మెన్స్ ఒకెత్తయితే.. తలైవా స్పీచ్ మరో ఎత్తు. రజనీ స్పీచ్కు పడి పడి నవ్వని వారు లేరు. నవ్వించే విషయాలతో పాటు రజనీ మంచి మాటలు కూడా స్పీచ్లో భోదించాడు. ఇక ముఖ్యంగా సన్ రైజర్స్ ఓనర్ కావ్య మారణ్ గురించి మాట్లాడి అందరిలో చిరునవ్వులు చిందించాడు. కావ్యాను టీవిలో అలా చూడలేక ఛానల్ మార్చేసే వాడినని సరదాగా మాట్లాడాడు. సన్ పిక్చర్స్ అధినేత, సన్ రైజర్స్ ఫౌండర్ కళానిధి మారణ్ జైలర్ సినిమాకు నిర్మాత. కాగా ఈ వేడుకలో కళానిధిని ఉద్దేశిస్తూ.. సన్ రైజర్స్ జట్టు మ్యాచ్ ఓడిపోయినప్పుడు కావ్య మారన్ పడే బాధను చూడలేక పోతున్నాను. స్టేడియం లో కావ్య నిరాశగా ఉండటం చూసి.. చాలాసార్లు చూడలేక ఛానల్ కూడా మార్చేసే వాడిని. ఈ సారి ఆక్షన్లో మంచి ప్లేయర్లను తీసుకోవాలి. టీమ్లో మంచి ప్లేయర్ ఉండాలి. ఆడుతున్న ప్రతి మ్యాచ్ గెలవాలనే కసి ఉన్న క్రికెటర్లకు జట్టులో చోటు కల్పించాలి అంటూ చెప్పుకొచ్చాడు.

ఇక తమిళంలో హాట్ టాపిక్గా మారిన ఫెఫ్సీ రూల్స్ గురించి ఇన్డైరెక్ట్గా కౌంటర్ కూడా ఇచ్చాడు. బీస్ట్ రిజల్ట్ చూసి చాలా మంది డిస్ట్రిబ్యూటర్లు నెల్సన్తో సినిమాను చేయొద్దని చెప్పినట్లు రజనీ వెల్లడించారు. కానీ తనకు, ప్రొడ్యూసర్కు నెల్సన్పై పూర్తి నమ్మకముందని.. సినిమా మంచి విజయం సాధిస్తుందని చెప్పాడు. కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో మోహన్ లాల్, జాకీ ష్రాఫ్, రమ్యకృష్ణ, తమన్నా, సునీల్, ప్రియాంక అరుళ్మోహన్ వంటి స్టార్ కాస్ట్ ఉంది. తమన్నా హీరోయిన్గా నటించిన ఈ సినిమా ఆగస్టు 10న పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కాబోతుంది.

వంద అడుగుల మెగాస్టార్ భారీ కటౌట్..

పీక్స్ లెవల్లో భోళా ప్రమోషన్స్

విడుదలకింకా రెండు వారాలు కూడా లేని భోళా శంకర్ ప్రమోషన్లతో ప్రేక్షకుల్లో వీర లెవల్లో హైప్ క్రియేట్ చేస్తుంది. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్లు మెగా అభిమానుల్లో మంచి జోష్ను నింపాయి. ఓ వైపు మోహర్ రమేష్ వెనుకున్న ఫ్లాపుల మూట కనిపిస్తున్నా.. మరో వైపు బాస్ సినిమా, అందులోనూ చిరు వీరాభిమాని కాబట్టి సినిమాలో స్టఫ్ మాములుగా ఉండదని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. బిజినెస్ లెక్కలు సైతం సాలిడ్ రేంజ్లో జరుగుతున్నాయని ఇన్సైడ్ టాక్. ఇక ఇదిలా ఉంటే రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో మేకర్స్ పీక్స్ లెవల్లో ప్రమోషన్లు చేస్తున్నారు. తాజాగా సూర్య పేట సమీపంలోని రాజుగారి తోట అనే రెస్టారెంట్ పరిసరాల్లో మెగాస్టార్ భారీ కటౌట్ను ఏర్పాటు చేశారు. ఈ కటౌట్ ఎత్తు దాదాపు వంద అడుగుల పైనేనని సమాచారం. అంతేకాకుండా అంత పెద్ద కటౌట్ టాలీవుడ్లో ఇదే తొలిసారని చిత్రయూనిట్ వెల్లడించింది. దీన్ని చూసి మెగా అభిమానులు మురిసిపోతున్నారు. ప్రస్తుతం ఈ కటౌట్కు సంబంధించిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ రెండు వారాలు చిత్రయూనిట్ వరుస ప్రమోషన్లతో బిజీగా గడపనుందట. యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కిన ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వేదాళంకు రీమేక్గా తెరకెక్కింది. సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా సాగే ఈ సినిమాలో కీర్తి సురేష్ చిరుకు చెల్లెలిగా కనిపించనుంది. మిల్కీ బ్యూటీ తమన్నా హీరోయిన్గా నటించింది. ఏకే ఎంటర్టైనమెంట్స్ బ్యాన్స అనీల్ సుంకర ఈ సినిమాను నిర్మించాడు. సుశాంత్ కీలకపాత్రలో కనిపించనున్నాడు.

దేవర ఇంటర్వెల్ కోసం భారీ సెట్

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమా 'దేవర'. ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఐతే, ఈ సినిమా ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం ఓ భారీ సెట్ ను వేస్తున్నారు. ఈ సెట్లో రెండు వారాల పాటు యాక్షన్ సీక్వెన్స్ లను షూట్ చేస్తారట. ప్రముఖ స్టంట్ డైరెక్టర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో ఈ ఫైట్స్ చిత్రీకరిస్తారట.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.